
ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 26.0 కనిష్ఠం : 22.0

ANDHRAJYOTHY





పాత.. కొత్త పంచాయితీ!

- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలాల్లో అనిశ్చితి
- సీనియర్ నాయకులను పట్టించుకోవడం లేదని ఆవేదన
- కొన్నిచోట్ల ఓడగొట్టి.. తమ విలువ చూపుతామని ప్రకటనలు
- నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల వెంట ఉన్నవారితోనే సమస్య
- పార్టీని పట్టుకొని ఉంటే.. కొత్తగా వచ్చిన వారి పెత్తనంపై ప్రశ్న

మహబూబ్‌నగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : స్థానిక సంస్థల ఎన్నికలకు ఘడియలు దగ్గర పడుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటివరకు ఎ లాంటి నిర్ణయం వెల్లడించకపోయినప్పటికీ.. ఎన్నికల సంఘం మాత్రం తుది ఏర్పాట్లపై దృష్టి సారించింది. సెప్టెంబర్ 2వ తేదీ నాటికి పంచాయతీల్లో ఫొటో రోల్ ఓటర్ తుది జాబితాను ప్రచురించాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో పార్టీలు కూడా కసరత్తు ప్రారంభించాయి. అయితే అధికార కాంగ్రెస్ పార్టీకి ఈసారి కొత్త తలనొప్పి తయారైంది. ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిలో మెజారిటీ కొత్తవారే.. బీఆర్ఎస్‌పై ఉన్న వ్యతిరేకత కలిసి వచ్చి పోటీచేసిన మొదటిసారే చాలామంది విజయం సాధించారు. కలుపుకుపోయేతత్వం లేకపోవడమో.. కొందరు చెప్పిన మాటలను వినడమో.. వారి ద్వారానే అన్ని పనులు చేయడం వంటి పద్ధతులతో కొన్ని మండలాల్లో వ్యతిరేకతను మూటగట్టుకుంటున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త నాయకుల మధ్య సమన్వలోపం తీవ్రంగా ఉంది. ఇది ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్నప్పటికీ.. దాన్ని సరిదిద్దడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శ కూడా ఉంది. ఎన్నికల ముందు ఎమ్మె ల్యేల అభ్యర్థుల చుట్టూ చేరిన నాయకులు.. బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో గెలిచినప్పటికీ.. తామే మొత్తం గెలిపించామని ప్రగల్భాలు పలుకుతూ.. ఎమ్మెల్యే లను కూడా మభ్య పెడుతున్న పరిస్థితి. దీంతో మెజారిటీ నియోజకవర్గాల్లో పాత, కొత్త నాయకుల మధ్య వైరుధ్యం స్పష్టంగా కనిపిస్తోంది. కొన్ని మండలాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల ముందు నెలకొన్న ఈ గందరగోళం ఇలాగే కొనసాగితే, ఇవే సమస్యలున్న మెజారిటీ స్థానాల్లో ఓటమి చవిచూసే అవ కాశాలున్నాయి.


ఎమ్మెల్యేల చుట్టూ చక్రబంధం

కొత్త ఎమ్మెల్యేలు గెలిచిన చోట కొందరు నేతలు ఒక చక్ర బంధాన్ని ఏర్పాటు చేశారు. తమను కాదని సీనియర్లకు గౌరవం ఇచ్చినా.. వారి వద్దకు వచ్చిన వారికి పనులు చేసిపెట్టినా.. అలక బూనుతు న్నారు. తాము ఎన్నికల్లో కష్టపడి గెలిపిస్తే.. ప్రస్తు తం పట్టించుకోవడం లేదనే అపవాదులు వేస్తున్నారు. ఒక్కో నాయకుడు ఒక్కో మండలాన్ని తనదిగా చేసుకుని.. అక్కడ ఏళ్లుగా పార్టీలో పని చేస్తున్న వారిని పక్కన పెట్టడంతో

(మిగతా 6వ పేజీలో..)

మాస్టారు.. కలెక్టరు

విద్యార్థులకు పాఠాలు బోధించిన కలెక్టర్ బదావత్ సంతోష్



కారువంగ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

తెలకపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్ ఉపాధ్యాయుడిగా మారారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లాలోని తెలకపల్లి మండలం కారువంగ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారి 9, 10 తరగతుల విద్యార్థులకు గణితం సులభంగా అర్థమయ్యేలా మెళకువలను నేర్పించారు. గణిత శాస్త్రాన్ని అర్థం చేసుకుంటే చాలా సులభమని, పరీక్షలో ప్రశ్నలకు జవాబులు ఈజీగా రాయవచ్చునని వివరించారు. ఉపాధ్యాయుల హాజరు వివరాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పథకాన్ని ఆయన తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో వండాలని, విద్యార్థులకు రోజువారి మెనూపరంగా గుడ్డును అందించాలని సూచించారు. వర్షంలో తరగతి గదుల పైకప్పు లీకేజీని పరిశీలించారు. మరమ్మతులకు కావలసిన ప్రతిపాదనలను రూపొందించి అందజేయాలని ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా దుందుభీ వాగును పరిశీలించారు. వాగు దగ్గరకు ఎవరూ వెళ్లకుండా, 24 గంటలు కాపలా ఉంచాలి అని ఆదేశాలు జారీచేశారు. కలెక్టర్ వెంట ఇన్‌చార్జి హెచ్‌ఎం మురళీధర్ రెడ్డి ఉపాధ్యాయులు, ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ జాకీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల చేరిన గద్వాల జోడు పంచెలు

- ఈవోకు అందించిన రాజవంశీయులు 6


సుంకేసుల డ్యాంకు తగ్గిన వరద

6

జూరాల ప్రాజెక్టులో 12 యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి

సరళాసాగర్‌కు పోటెత్తిన వరద

- తెరుచుకున్న ప్రాజెక్టు 5 గేట్లు



సరళాసాగర్ గేట్లు తెరుచుకుచోవడంతో విడుదలవుతున్న నీరు

మదనాపురం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాలకు సరళాసాగర్‌కు వరద పోటెత్తింది. వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని సరళసాగర్ ప్రాజెక్టు ఆటోమెటిక్ సైఫన్ల గేట్లు గురువారం 5 తెరుచుకున్నాయి. అదే విధంగా రామన్‌పాడు ప్రాజెక్టు నాలుగు గేట్లను ఎత్తి సుమారు 14వేల క్యూసెక్కుల నీరు కిందకు వదిలారు. మండలంలోని ఊకచెట్టు వాగుపై ఉన్న వంతెనపై నీరు ప్రవహిస్తుండడంతో రెండు రోజులుగా ఆత్మకూర్, వనపర్తిలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

ఉమ్మడి పాలమూరులో భారీ వర్షం

- లింగాలలో 120.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు 6

యూరియా విక్రయాలను పరిశీలించాలి

వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

గోపాల్‌పేట, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): వనపర్తి జిల్లా గోపాల్‌పేట పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్, పీహెచ్‌సీ, సింగిల్‌విండో కార్యాలయాన్ని గురువారం కలెక్టర్ ఆదర్శ్ సురభి తనిఖీ చేశారు. యూరియా విక్రయాలను వ్యవసాయశాఖ అధికారులు జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న యూరియా స్టాక్ వివరాలను నోటీస్ బోర్డుపై రాయాలని సూచించారు. చదువులో వెనుక బడిన విద్యర్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి మెరుగైన ఫలితాల కోసం చర్యలు తీసుకోవాలని జడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, తహసీల్దార్ పాండు నాయక్ తదితరులు ఉన్నారు.

పరేషాన్‌లో.. పత్తి రైతులు

- దెబ్బతిన్న పత్తి, కంది పంటలు
- పెట్టుబడి కూడా వెళ్లదంటున్న రైతులు
- ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించాలంటున్న కర్షకులు
- జిల్లాలో 1.50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు



వర్షానికి దెబ్బతిన్న పత్తి పంట



వర్షానికి దెబ్బతిన్న కంది పంట

వడ్డేపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : అధిక వర్షాల కారణంగా జోగుళాంబ గద్వాల జిల్లాలో వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇరవై రోజుల నుంచి ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అధికంగా పత్తి, కంది పంటలు దెబ్బతిన్నాయి. కాగా, మే చివరిలో నైరుతు రుతుపవనాలు అనుకున్న సమయంకంటే ముందే రావడంతో మురిసిపోయిన అన్నదాతలు సాగు ఉత్సాహంగా ప్రారంభించారు. కానీ విత్తనాలు నాటిన నాటి నుంచి వర్షం ఇరవై రోజులకు పైగా కురవకపోవడంతో వరుణదేవుడికి పూజలు చేశారు. దీంతో కరుణ చూపిన వరుణుడు ఎడతెరపి లేకుండా వర్షాలు కురవడంతో పంటలు దాదాపు 80శాతం మేర దెబ్బతిన్నాయి. జిల్లాలో వానాకాలంలో 1.50లక్షల ఎకరాల్లో రైతులు పత్తి పంటను సాగు చేశారు. జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురియడంతో కనీసం పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాదేమోననే రైతులు ఆందోళన చెందుతున్నారు. చెట్టుకు కాసిన పత్తి కాయలు నల్లగా అవుతున్నాని రైతులు వాపోతున్నారు. దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి పంటనష్ట పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.



నష్ట పరిహారం చెల్లించాలి

వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలించి ఎకరా కు రూ.50వేలు పరిహారం చెల్లించాలి. లేదంటే అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడు తుంది. దాదాపు 80శాతం మేర పత్తిపంటలు దెబ్బ తిన్నాయి.

- నరసింహ, పైపాడు



పంట మొత్తం నాశనం

పది ఎకరాల్లో పత్తి సాగు చేశాను. ఇరవై రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట మొత్తం నాశనం అయ్యింది. పెట్టుబడి కూడా వచ్చేటట్లు లేదు. ప్రభుత్వం తక్షణమే పంటలను పరిశీలించి నష్ట పరిహారం చెల్లించాలి.

- రాముడు, రైతు



యూరియా దొరకట్లే..!



అయిజ సింగిల్‌విండో ముందు వేకువజామునే యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతులు 7

మరదలు ఇంటికి వచ్చిన బావ మాయం

7

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ఆగిఉన్న బస్సును ఢీకొన్న లారీ

- ఒకరి మృతి, మరొకరికి గాయాలు 7

క్రీడా కెరటాలు..!

- వాలీబాల్ అకాడమీలో సాధన
- ప్రధాన స్టేడియంలో అందుబాటులోకి..
- శిక్షణ పొందుతున్న వివిధ జిల్లాల క్రీడాకారులు 7
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా

- భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు
- వివిధ రూపాల్లో కొలువుదీరిన గణనాథులు
- పూజల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



గద్వాల భక్తమార్కండేయ కల్యాణ మండపంలో చేనేత మగ్గంపై కొలువైన గణేషుడు

గద్వాలటౌన్/ఎర్రవల్లి/వనపర్తిటౌన్/నాగర్ కర్నూల్‌టౌన్/ అచ్చంపేట/ టౌన్/ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లావ్యాప్తంగా బుధవారం గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. గద్వాల పట్టణంలోని బీసీకాలనీ, దౌదర్‌పల్లి, పాత హౌసింగ్‌బోర్డు కాలనీల్లో ప్రతిష్ఠించిన వినాయకుడికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. షేరెల్లివీధిలోని మండపంలో మునిసిపల్ మాజీ చైర్మన్ బీఎస్ కేశవ్ దంపతులు, రాధాకృష్ణ కాలనీలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, పట్టణ సమీపం చెనుగోనిపల్లిలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత పూజలు చేశారు. భక్తమార్కండేయ కల్యాణ మండపంలో గద్వాల జరీ చీరలచేనేత మగ్గంపై కొలువుదీరిన గణనాథుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. మగ్గం పక్కనే గద్వాల జరీచీరల స్టాల్‌లో వినాయకుడు చీరలు విక్రయిస్తున్నట్లు చేసిన ఏర్పాట్లు భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా ఉన్నాయి. ఎర్రవల్లి చౌరస్తాలోని సరస్వతి పాఠశాలలో విద్యార్థులు టేకు ఆకులతో చేసిన గణపయ్య అందరిని ఆకట్టుకున్నాడు. వనపర్తి పట్టణంలోని పాలి టెక్నిక్ కళాశాల ముందు ఏర్పాటు చేసిన మండపంలో 24 అడుగుల భారీ గణనాథుడిని ప్రతిష్ఠించారు. శంకర్‌గంజ్‌లో రుద్రాక్షలు, వక్కలతో రూపొందించిన రుద్రగణేషుడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. బుధవారం రాత్రి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి హనుమాన్ టెకిడిలో కొలువైన గణ పయ్యకు పూజలు చేశారు. గురువారం ఉదయం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి రాయిగడ్డ, వెంగళ్‌రావు కాలనీ, ఆర్టీసీ కాలనీ, పీర్ల గుట్ట, మెట్టుపల్లి, వడ్డెగేరి తదితర ప్రాంతాల్లో కొలువైన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హైదరాబాద్‌లోని తమ నివాసాలలో వినాయక ఉత్సవాలు జరుపుకున్నారు. ఉప్పునుంతల మండల పెనిమిళ్ల గ్రామ సమీపంలోని ఊరగుట్టలో స్వయంభూగా వెలసిన లక్ష్మీగణపతికి ప్రత్యేక పూజలు చేశారు. 30 ఏళ్లుగా ఇక్కడ ప్రజలు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.




వనపర్తి పట్టణంలోని శంకర్‌గంజ్‌లో కొలువుదీరిన రుద్రాక్షలు, వక్కలతో రూపొందించిన గణపయ్య





హైదరాబాద్‌లో గణేషుడి పూజలో పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే గువ్వల దంపతులు





పెనిమిళ్లలో పూజలందుకుంటున్న లక్ష్మీగణపతి, అచ్చంపేటలోని మట్టి గణేషుడు

పంజాబ్ నేషనల్ బ్యాంక్

पंजाब नैशनल बैंक ...भरोसे का प्रतीक ! ...the name you can BANK upon !

స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, చెన్నై: PNB టవర్స్, 46-49, 4వ అంతస్తు, రోయపేట, చెన్నై-600014, ఇమెయిల్: zs8341@pnb.co.in

స్వాధీనతా ప్రకటన

రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ పంజాబ్ నేషనల్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు ప్రకటన తేదీ/స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా ప్రకటనలో తెలిపిన మొత్తం **01.05.2024** నాటికి **రూ.113,69,00,969.45 (రూపాయలు నూట పదమూడు కోట్ల అరవై తొమ్మిది లక్షల తొమ్మిది వందల అరవై తొమ్మిది మరియు నలభై ఐదు పైసలు మాత్రమే), 20.05.2024** తేదీ గల ప్రకటనలో తెలిపిన మొత్తం మరియు పూర్తిగా చెల్లించే వరకు 01.05.2024 నుండి తదుపరి వడ్డీ, చార్జీలను (ఇందులో తరువాత సెక్యూర్ రుణంగా పిలువబడుతుంది) చెల్లించమని రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు **M/s గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్** వారిని కోరుతూ **20.05.2024 తేది కలిగిన డిమాండ్ ప్రకటనను జారీ చేశారు.**

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత/హామీదారు విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ ఇందులో వివరించిన **M/s రాజీవ్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క ఆస్తులను దిగువ సంతకందారు **25 ఆగస్ట్ 2025న న స్వాధీనం** చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సమయం ఉన్నందున చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను కోరడమైనది.

సదరు ఆస్తితో ఎటువంటి వ్యవహారాలు జరుపరాదని ముఖ్యంగా రుణగ్రహీత/హామీదారులను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారాలైనా మొత్తం పూర్తిగా చెల్లించునంతవరకు **01.05.2024** నుండి వర్తింపుతో తదుపరి వడ్డీ మరియు చార్జీలతో **రూ.113,69,00,969.45 (రూపాయలు నూట పదమూడు కోట్ల అరవై తొమ్మిది లక్షల తొమ్మిది వందల అరవై తొమ్మిది మరియు నలభై ఐదు పైసలు మాత్రమే)** లను పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి చెల్లించుటకు లోబడియుంటాయి.

స్థిరాస్తి వివరణ

మహబూబ్‌నగర్ జిల్లా, ఫరూక్ నగర్ మండలం, దుసకల్ గ్రామంలో గల దిగువ ఆస్తి వద్ద గల (ఎస్ నం.1 నుండి 27) ఖాళీ భూమి ఆస్తి యావత్తు, విస్తీర్ణం 70 ఎకరాల 38 గుంటలు.

క్ర. సం.	సర్వే సం.	మొ. విస్తీర్ణం (ఎ.- గుం)	డాక్యుమెంట్ నం.	క్ర. సం.	సర్వే సం.	మొ. విస్తీర్ణం (ఎ.- గుం)	డాక్యుమెంట్ నం.
1	345	2-34	10060/07	15	207/A	10-22	3431/2008
2	346	2-12	10060/07	16	242/A	2-10	3431/2008
3	345/U	2-34	10060/07	17	347/15	0-10	3430/2008
4	347/1	2-33	10060/07	18	137/AA	0-07	3432/2008
5	347/2	1.18	10060/07	19	138	1-16	3432/2008
6	347/3	0-20	10060/07	20	241/AA	1-25	3433/2008
7	347/3	8-22	10060/07	21	210/U	1-20	3433/2008
8	206/A	7-31	3428/2008	22	346/A	0-16	10060/2007
9	184/EE	0-03	3426/2008	23	241/A	3-11	3433/2008
10	241/AA	1-25	3433/2008	24	206/EE	3.-36	3428/2008
11	181	0-8	3427/2008	25	204/A	3-10	3429/2008
12	208/A	0-05	3429/2008	26	242/E	3-10	3428/2008
13	120/A	0-35	3429/2008	27	242/Aa	3-09	3428/2008
14	206/AA	3-36	3428/2008				

మొత్తం: 70 ఎకరాలు 38 గుంటలు

తేది:25.08.2025
ప్రదేశము: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
పంజాబ్ నేషనల్ బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్

पंजाब नैशनल बैंक ...भरोसे का प्रतीक ! ...the name you can BANK upon !

స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, చెన్నై: PNB టవర్స్, 46-49, 4వ అంతస్తు, రోయపేట, చెన్నై-600014, ఇమెయిల్: zs8341@pnb.co.in

స్వాధీనతా ప్రకటన

రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ పంజాబ్ నేషనల్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు ప్రకటన తేదీ/స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా ప్రకటనలో తెలిపిన మొత్తం **01.05.2024** నాటికి **రూ.113,69,00,969.45 (రూపాయలు నూట పదమూడు కోట్ల అరవై తొమ్మిది లక్షల తొమ్మిది వందల అరవై తొమ్మిది మరియు నలభై ఐదు పైసలు మాత్రమే), 20.05.2024** తేదీ గల ప్రకటనలో తెలిపిన మొత్తం మరియు పూర్తిగా చెల్లించే వరకు 01.05.2024 నుండి తదుపరి వడ్డీ, చార్జీలను (ఇందులో తరువాత సెక్యూర్ రుణంగా పిలువబడుతుంది) చెల్లించమని రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు **M/s గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్** వారిని కోరుతూ **20.05.2024 తేది కలిగిన డిమాండ్ ప్రకటనను జారీ చేశారు.**

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత/హామీదారు విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ ఇందులో వివరించిన **M/s శివదేవి అర్బన్ ప్రాపర్టీస్ లిమిటెడ్** యొక్క ఆస్తులను దిగువ సంతకందారు **25 ఆగస్ట్ 2025న న స్వాధీనం** చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సమయం ఉన్నందున చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను కోరడమైనది.

సదరు ఆస్తితో ఎటువంటి వ్యవహారాలు జరుపరాదని ముఖ్యంగా రుణగ్రహీత/హామీదారులను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారాలైనా మొత్తం పూర్తిగా చెల్లించునంతవరకు **01.05.2024** నుండి వర్తింపుతో తదుపరి వడ్డీ మరియు చార్జీలతో **రూ.113,69,00,969.45 (రూపాయలు నూట పదమూడు కోట్ల అరవై తొమ్మిది లక్షల తొమ్మిది వందల అరవై తొమ్మిది మరియు నలభై ఐదు పైసలు మాత్రమే)** లను పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి చెల్లించుటకు లోబడియుంటాయి.

స్థిరాస్తి వివరణ

మహబూబ్ నగర్ జిల్లా, ఫరూక్ నగర్ మండలం, చటాన్‌పల్లి గ్రామంలో గల 4 ఎకరాల 38 గుంటల విస్తీర్ణం కలిగిన దిగువ ఆస్తులు (క్ర.సం. 1 నుండి 31).

క్ర. సం.	సర్వే సం.	విస్తీర్ణం ఎకరాలలో	విస్తీర్ణం గుంటలలో	డాక్యుమెంట్ నం.	క్ర. సం.	సర్వే సం.	విస్తీర్ణం ఎకరాలలో	విస్తీర్ణం గుంటలలో	డాక్యుమెంట్ నం.
1	464/e	0	5	4034/2008	17	481/ruu	0	6	4034/2008
2	465/e	0	25	4034/2008	18	486	0	8	4034/2008
3	466/e	0	2	4034/2008	19	486	0	8	4034/2008
4	481/e	0	9	4034/2008	20	487	0	4	4034/2008
5	482/e	0	2	4034/2008	21	487/ru	0	6	4034/2008
6	488/e	0	9	4034/2008	22	488/ru	0	6	4034/2008
7	486	0	8	4034/2008	23	493/E	0	1	4035/2008
8	488	0	6	4034/2008	24	481/u	0	7	4035/2008
9	487/uu	0	7	4034/2008	25	484/ee	0	6	4035/2008
10	488/ru	0	6	4034/2008	26	481/Ru	0	7	4034/2008
11	493/u	0	2	4034/2008	27	484/ee	0	6	4035/2008
12	484	0	7	4034/2008	28	488/u	0	6	4035/2008
13	487	0	4	4034/2008	29	493/e	0	1	4035/2008
14	486/E	0	9	4035/2008	30	481	0	7	4034/2008
15	487/Ee	0	7	4035/2008	31	488/Ruu	0	6	4034/2008
16	493	0	1	4034/2008					

మొత్తం: 4 ఎకరాలు 38 గుంటలు

తేది:25.08.2025
ప్రదేశము: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
పంజాబ్ నేషనల్ బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్

पंजाब नैशनल बैंक ...भरोसे का प्रतीक ! ...the name you can BANK upon !

స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, చెన్నై: PNB టవర్స్, 46-49, 4వ అంతస్తు, రోయపేట, చెన్నై-600014, ఇమెయిల్: zs8341@pnb.co.in

స్వాధీనతా ప్రకటన

రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ పంజాబ్ నేషనల్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు ప్రకటన తేదీ/స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా ప్రకటనలో తెలిపిన మొత్తం **01.05.2024** నాటికి **రూ.113,69,00,969.45 (రూపాయలు నూట పదమూడు కోట్ల అరవై తొమ్మిది లక్షల తొమ్మిది వందల అరవై తొమ్మిది మరియు నలభై ఐదు పైసలు మాత్రమే), 20.05.2024** తేదీ గల ప్రకటనలో తెలిపిన మొత్తం మరియు పూర్తిగా చెల్లించే వరకు 01.05.2024 నుండి తదుపరి వడ్డీ, చార్జీలను (ఇందులో తరువాత సెక్యూర్ రుణంగా పిలువబడుతుంది) చెల్లించమని రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు **M/s గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్** వారిని కోరుతూ **20.05.2024 తేది కలిగిన డిమాండ్ ప్రకటనను జారీ చేశారు.**

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత/హామీదారు విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ ఇందులో వివరించిన **M/s శివదేవి అర్బన్ ప్రాపర్టీస్ లిమిటెడ్** యొక్క ఆస్తులను దిగువ సంతకందారు **25 ఆగస్ట్ 2025న న స్వాధీనం** చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సమయం ఉన్నందున చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను కోరడమైనది.

సదరు ఆస్తితో ఎటువంటి వ్యవహారాలు జరుపరాదని ముఖ్యంగా రుణగ్రహీత/హామీదారులను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారాలైనా మొత్తం పూర్తిగా చెల్లించునంతవరకు **01.05.2024** నుండి వర్తింపుతో తదుపరి వడ్డీ మరియు చార్జీలతో **రూ.113,69,00,969.45 (రూపాయలు నూట పదమూడు కోట్ల అరవై తొమ్మిది లక్షల తొమ్మిది వందల అరవై తొమ్మిది మరియు నలభై ఐదు పైసలు మాత్రమే)** లను పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి చెల్లించుటకు లోబడియుంటాయి.

స్థిరాస్తి వివరణ

మహబూబ్‌నగర్ జిల్లా, ఫరూక్ నగర్ మండలం, దుసకల్ గ్రామంలో గల 6 ఎకరాల 14 గుంటల విస్తీర్ణం కలిగిన దిగువ ఆస్తులు (క్ర.సం.1 నుండి 12)

క్ర. సం.	సర్వే సం.	విస్తీర్ణం ఎకరాలలో	విస్తీర్ణం గుంటలలో	డాక్యుమెంట్ నం.	క్ర. సం.	సర్వే సం.	విస్తీర్ణం ఎకరాలలో	విస్తీర్ణం గుంటలలో	డాక్యుమెంట్ నం.
1	205	0	15	4023/2008	7	165/U	0	21	4033/2008
2	205/E	0	16	4024/2008	8	180	0	13	4032/2008
3	180/Aa	0	5	4032/2008	9	179	0	22	4032/2008
4	179/Aa	0	7	4032/2008	10	345/E	2	34	4029/2008
5	192	0	10	4026/2008	11	182/E	0	10	4030/2008
6	193	0	10	4026/2008	12	183/Aa	0	11	4030/2008

మొత్తం: 6 ఎకరాలు 14 గుంటలు

తేది:25.08.2025
ప్రదేశము: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
పంజాబ్ నేషనల్ బ్యాంక్

గణపతి బప్పా మోరియా..

» వాడవాడలా వెలసిన వినాయక మండపాలు

» ప్రత్యేక పూజలు చేసిన భక్తులు » అలంకరణతో ఆకట్టుకున్న విగ్రహాలు

వినాయక చవితి ఉత్సవాలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బుధవారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ఊరూరా వినాయక మండపాలు ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజా కార్యక్రమాలు చేపట్టారు. గణపతి బప్పా మోరియా అంటూ పిల్లలు, పెద్దలు పూజల్లో పాల్గొని గణనాథునికి మొక్కులు చెల్లించుకున్నారు.

\- ఆంధ్రజ్యోతి, నెట్‌వర్క్



కొల్లాపూర్‌లో బాల పరమేశ్వర యువక బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు



మహబూబ్‌నగర్‌లో..



వనపర్తిలోని గ్రీన్ పార్కులో కొలువైన గణనాథుడిని దర్శించుకుంటున్న భక్తులు



మహబూబ్‌నగర్‌లోని పాన్‌చౌరస్తాలో రాజస్థాని వారు ఏర్పాటు చేసిన వినాయకుడు



ఆత్మకూరులోని నేతాజీనగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడు



జడ్చర్లలో ఆపరేషన్ సింధూర్ అలంకరణలో వినాయకుడు



వెల్దండ మండలంలోని సాయినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడు



నారాయణపేటలో శ్రీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో..



నారాయణపేటలో ఏర్పాటు చేసిన భారీ వినాయకుడు



మహబూబ్‌నగర్‌లో భక్తుడిని ఆశీర్వదిస్తున్న వినాయకుడు



మహబూబ్‌నగర్‌లోని బండ్లగేరిలో..



నారాయణపేటలో కొలువుదీరిన వినాయకుడు

సుంకేసుల డ్యాంకు తగ్గిన వరద



సుంకేసుల నుంచి దిగువకు వెళ్తున్న వరద

రాజోలి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా రాజోలి శివారులోని సుంకేసుల డ్యాంకు వరద తగ్గుముఖం పట్టింది. గురువారం డ్యాంకు 14వేల క్యూసెక్కుల వరద వస్తుండటంతో మూడు గేట్లు ద్వారా 13వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు జేఈ మహేంద్రరెడ్డి తెలిపారు. డ్యాం సామర్థ్యం 1.23 టీఎంసీలు కాగా ప్రస్తుతం 1.20 టీఎంసీ నీరు నిల్వ ఉందని, డ్యాం గరిష్ఠ నీటిమట్టం 292.00 మీటర్లు కాగా ప్రస్తుతం ఫుల్ లెవల్ నీటిమట్టం నమోదైనట్లు తెలిపారు.

కోయిల్‌సాగర్ నుంచి 1,500 క్యూసెక్కులు దిగువకు

దేవరకద్ర, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలోని కోయిల్‌సాగర్‌కు వరద ఉధృతి పెరిగింది. గురువారం ప్రాజెక్టు ఒక షెటర్ తెరిచి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 32. 5 అడుగులు కాగా, సోమవారం 32 అడుగులకు చేరింది. రెండు రోజుల నుంచి వర్షాలు కురవడంతో అంకిళ్ల, కోయిల్‌కొండ పెద్దవాగుల నుంచి ప్రాజెక్టుకు నీటి ఉధృతి పెరగడంతో ఒక షెటర్ నుంచి దిగువకు 1,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

12 యూనిట్ల ద్వారా విద్యుదుత్పత్తి

ఆత్మకూరు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఎగువ, దిగువ జల విద్యుదుత్పత్తి కేంద్రాలలో 12 యూనిట్లను ప్రారంభించినట్లు ఎస్ఈ శ్రీధర్ గురువారం తెలిపారు. ఎగువ నుంచి 1.80 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నట్లు పేర్కొన్నారు. ఎగువ జూరాల ఉత్పత్తి కేంద్రంలో ఆరు యూనిట్ల ద్వారా 3.213 మిలియన్ యూనిట్లను చేపట్టగా, ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు 254.863 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి చేపట్టినట్లు తెలిపారు. దిగువ జూరాల ఉత్పత్తి కేంద్రంలో మంగళ, బుధవారాల్లో వరద అత్యధికంగా వచ్చిన కారణంగా ఉత్పత్తిని నిలిపివేసి గురువారం ఉదయం ప్రారంభించగా 0.321 మిలియన్ యూనిట్లను మాత్రమే చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు 286.458 మిలియన్ యూనిట్లు రాబట్టినట్లు తెలిపారు. వరద ఇదే స్థాయిలో కొనసాగితే నిర్దేశించిన లక్ష్యాన్ని తొందరగా చేరుకునే అవకాశం ఉందని వివరించారు.

రైతులపై కక్షసాధింపు సరికాదు

» భూ నష్టపరిహారం అందించడంలో జాప్యంపై ఆందోళన

» కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల ఎదుట బైఠాయింపు



నారాయణపేట ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో రాంచందర్

నారాయణపేట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): భారత్‌మాలలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించడంలో జాప్యం జరుగుతుందని ఆగ్రహించి గురువారం నారాయణపేట కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత రైతుల పక్షాన రాంకుల రామలింగం మాట్లాడారు. భారత్ మాల కింద పెద్దచింతకుంట నుంచి గుడేబల్లూర్ వరకు 19 గ్రామాలలో 1,650 మంది రైతులకు చెందిన 550 ఎకరాలు సేకరించారన్నారు. అరకొర నష్టపరిహారం ఎకరాకు రూ.14 లక్షల ప్రకారం ఇస్తున్నా.. అందులో జాప్యం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. దాదాపు 1,400 మంది రైతుల వరకు పోర్టల్ సమస్య అని కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్డీవో రాంచందర్‌పై నమ్మకం ఉంచి అక్యూటెన్స్‌పై రైతులతో సంతకాలు చేయించి ఐదు నెలలవుతున్నా పది శాతం రైతులకు మాత్రమే వేశారన్నారు. రైతులపై కక్షసాధింపుగా వ్యవహరిస్తున్న పోర్టల్ భారత్‌మాల ప్రాజెక్ట్ ఇన్‌స్టాలేషన్ యూనిట్ మేనేజర్ కోటబాబుపై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్డీవో రాంచందర్ రైతులతో మాట్లాడారు. పదహైదు రోజుల్లో పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు శాంతించారు. అనంతరం కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్, ఆర్డీఓకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రంగారెడ్డి, భీంసేన్, సలీం, శ్రీధర్, నరహరి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి పాలమూరులో భారీ వర్షం

» లింగాలలో 120.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

మహబూబ్‌నగర్/ నారాయణపేట/ నాగర్‌కర్నూల్ టౌన్/వనపర్తి ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి పాలమూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం జిల్లా వ్యాప్తంగా వర్షం కురిసింది. గురువారం అక్కడక్కడ జల్లులు పడ్డాయి. మూసాపేట పెద్ద చెరువు నిండి అలుగుపారుతుంది. ఈ నీరు కాలువ ద్వారా పక్కచెరువులోకి వెళతాయి. మండలంలోని తునికిలిపూర్‌కు చెందిన వెంకటయ్య(60) కాలువలోపడి మృతి చెందాడు. గురువారం మాత్రం సాధారణ వర్షమే కురిసింది. భారీ వర్షాలకు మదనాపూర్ మండలంలోని సరళసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుకుంటుండడంతో 5 ఆటోమెటిక్ సైఫన్లు తెరుచుకున్నాయి. దీంతో ఊక చెట్టు వాగు బ్రిడ్జి వదర నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలంలో 120.2 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. పెద్దకొత్తపల్లిలో 37.8, కొల్లాపూర్‌లో 31.4, పెంట్లవెల్లిలో 23.2, తెల్కపల్లిలో 19.6, బిజినేపల్లిలో 16.2, అచ్చంపేటలో 13.4, నాగర్‌కర్నూల్‌లో 13.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలో 70.1 మి.మీ., మహబూబ్‌నగర్ అర్బన్‌లో 64.1, కోయిలకొండలో 64.8, జడ్చర్ల 48.8, రాజాపూర్ 45.3, మహబూబ్‌నగర్ రూరల్ 45.8, రాజాపూర్ 45.3, మిడ్జిల్‌లో 43.5 మి.మీ. వర్షపాతం నమోదైంది.

వనపర్తి జిల్లా కేంద్రంలో 63.4 మి.మీ. వర్షపాతం నమోదు కాగా రేవల్లి మండలంలో 37.2 మి.మీ వర్షపాతం నమోదైంది.

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలో 8.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. మరికల్ మండలంలో 7.5, కోస్గి మండలంలో 7.5, నారాయణపేట మండలంలో 5.5 మి.మీ. వర్షపాతం నమోదైంది. జోగుళాంబ గద్వాల జిల్లాలో జల్లులు పడ్డాయి.

నీట మునిగిన పంటలు

తాడూరు: నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరులో వరి పంటపై వరద ప్రవాహం తీవ్రంగా పడింది. అదేవిధంగా ప్రధాన రహదారులపై



ఐతోల్-గోవిందాయపల్లి మధ్య మునిగిపోయిన వరి పంట

ఉన్న కాజ్‌వేపై నుంచి వరద ఎక్కి పారడంతో రాకపోకలు నిలిచిపోయాయి. శాంతించిన దుందుభి నది గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మళ్లీ వరద ప్రవాహం పెరిగింది. దీంతో సిర్సవాడ, ఊర్కొండ, మిడ్జిల్, కల్వకుర్తి వెళ్లే రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి.

కోడేరు: నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలంలో బావాయిపల్లి వాగు, నాగులపల్లి వాగులపై వంతెనల లేకపోవడంతో వరద ఉధృతంగా ప్రవహిస్తుంది.

తిరుమల చేరిన గద్వాల జోడు పంచెలు

» ఈవోకు అందించిన రాజవంశీయులు

గద్వాల, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి వెంకన్నకు గద్వాల జోడు పంచెలు చేరాయి. గద్వాల రాజవంశీయులు దశాబ్దాల కాలంగా అందజేస్తున్న ఈ జోడు పంచెలను కృష్ణ రాంభూపాల్ గురువారం తిరుమలలో స్వామి ఎదుట ఆలయ ఈవోకు అందించారు. గద్వాల సంస్థానం ఏర్పడినప్పటి నుంచి వారి ఇష్టదైవంగా వేంకటేశ్వర స్వామిని కొలిచేవారు. కాగా గద్వాల జరీ చీరలకు ప్రాచుర్యం ఉండటం టీటీడీ వారు బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామికి ధరింప చేసే పంచెలను అందించాలని గద్వాల సంస్థానాన్ని కోరారు. అప్పటి నుంచి స్వయంగా వారే గద్వాల జోడు పంచెలను అందిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా తయారు చేసిన మగ్గంపై నైపుణ్యం కలిగిన కళాకారులు 41రోజుల పాటు నిష్ఠతో గోవిందనామ స్మరణం చేస్తూ తయారు చేస్తారు. గద్వాల సంస్థానం ప్రస్థానం ముగిసిన వారి వంశీయులు మాత్రం ఇచ్చిన మాట ప్రకారం జోడు పంచెలను ఏటా బ్రహ్మోత్సవాల సందర్భంగా అందిస్తూ వస్తున్నారు. ఈ ఏడాది కృష్ణరాంభూపాల్ అందించారు. సెప్టెంబర్ 23న స్వామివారికి ఏరువాడ జోడు పంచెల అంకురార్పణం, 24న అఖిలాండ బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. అక్టోబరు 2న బ్రహ్మోత్సవాల మొదటి రోజు స్వామి వారికి ధరింప చేస్తారు.



తిరుమలలో ఆలయం వద్ద గద్వాల జోడు పంచెలతో కృష్ణ రాంభూపాల్

‘మార్గదర్శకులు’ పేట విద్యార్థులు


» ఎస్సీఈఆర్టీ పుస్తకంలో జిల్లాలో ఎనిమిది బడులకు చోటు

» 2023-24లో జిల్లాలో 13 పాఠశాలలు..

నారాయణపేట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీఈఆర్టీ తాజాగా విడుదల చేసిన 2024-25 విద్యా సంవత్సర ట్రయల్‌బ్లేజర్స్ (మార్గదర్శకులు)వార్షిక పుస్తకంలో జిల్లాకు చెందిన ఎనిమిది పాఠశాలలకు చోటు దక్కింది. వినూత్న బోధనా పద్ధతులు, విద్యాభివృద్ధికి తీసుకునే చర్యలు, ఆచరణాత్మక అంశాలు అందరి దృష్టిని ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో ఎస్సీఈఆర్టీ అలాంటి ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తుంది. ఎంపికైన పాఠశాలల విశేషాలను ఏటా ప్రస్తావిస్తూ స్కూల్ లీడర్‌షిప్ అకాడమి తెలంగాణ ట్రయల్‌బ్లేజర్స్‌లో ప్రచురిస్తుంది. ఈ వార్షిక సంచికలో గతేడాది జిల్లాకు సంబంధించి 2023-24 ఏడాదిలో జిల్లాలో 13 పాఠశాలలు ఎంపికయ్యాయి. ఈసారి ఏడాదికి జీపీఎస్ దామరగిద్ద, కోస్గి మండలం చెన్నారం ఎంపీపీఎస్, ధన్వాడ మండలం కంసాన్‌పల్లి ఎంపీపీఎస్, దామరగిద్ద మండలం విఠలాపూర్ ఎంపీపీఎస్, కోస్గి మండలం బల్భీన్‌పల్లి ఎంపీపీఎస్, నర్వ మండలం పెద్దకడ్మూర్ జడ్పీహెచ్‌ఎస్, దామరగిద్ద మండలం ఉడ్మల్‌గిద్ద ఎంపీయూపీఎస్, ఊట్కూర్ మండలం పులిమామిడి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలు ఎంపికయ్యాయి.

గురుకుల సీట్లు సాధించిన పాఠశాల

దామరగిద్ద ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో 2016 నుంచి 2024 వరకు 120 మంది విద్యార్థులు గురుకులాలు, క్రీడా పాఠశాలల్లో సీట్లు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేసి ప్రత్యేక శిక్షణ అందించారు. బడిబయట పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించడంతో పాటు బోధనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ విద్యాసంవత్సరంలో 20 మంది విద్యార్థులు గురుకులాలకు ఎంపిక కాగా, ఇద్దరు స్పోర్ట్స్ పాఠశాలకు ఎంపికైనట్లు ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి తెలిపారు.



ట్రయల్‌బ్లేజర్స్ పుస్తకం

ప్రణాళిక ప్రకారం బోధన

కోస్గి మండలం చెన్నారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 4, 5వ తరగతి విద్యార్థులు తెలుగు చదవలేక ఇబ్బందులు పడేవారు. సమస్యను అధిగమించేందుకు విద్యార్థుల స్థాయిని గుర్తించి ప్రత్యేక బోధనతో పాటు హ్యాండ్‌బుక్ నమోదుతో అభ్యాసనం చేయించేలా ఉపాధ్యాయులు అన్నపూర్ణ, సత్యకుమార్ కృషి చేసి సత్ఫలితాలు సాధించారు.

విద్యార్థుల అంతరంగాన్ని గుర్తించి..

యాంత్రిక బోధనతో ఫలితాలు సాధించలేని వారికి, దిక్సూచి ఫలితాలు సాధించాలనుకునే వారికి మార్గదర్శకంగా విద్యార్థుల అంతరంగాన్ని గుర్తించి హెచ్‌ఎం శ్వేత, ఉపాధ్యాయుడు బాల్‌రాజ్ బోధన చేసి సత్ఫలితాలు సాధించారు. అప్రెసియేషన్ ఫ్రైడే, స్మార్ట్ గోల్ ఒక వారంలో ఏ విషయంలో అయితే వెనుకబడిన విద్యార్థిని గుర్తించి బోధించేలా చర్యలు తీసుకున్నారు.

చిత్రబాల శిక్ష పుస్తకాలతో..

దామరగిద్ద మండలం విఠలాపూర్ మండల పరిషత్ పాఠశాలలో చిత్రబాల శిక్షణ పుస్తకాలతో ఉపాధ్యాయులు బాలమరళి, బందిగి తదితరులు బోధించి విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలు పెంచేలా చర్యలు తీసుకున్నారు.



పుస్తకంలో ప్రచురితమైన నారాయణపేట జిల్లా దామరగిద్ద పాఠశాల వివరాలు

మార్పు సాధించేలా..

నర్వ మండలం పెద్దకడ్మూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యయురాలు ఎస్.భాగ్యలక్ష్మి నేతృత్వంలో ఉపాధ్యాయులు పాఠశాలకు ప్రతీ విద్యార్థి యూనిఫాంతో వచ్చేలా చర్యలు తీసుకున్నారు. మధ్యాహ్న భోజనం పాఠశాలలోనే చేసేలా, బోధన అర్థమయ్యేలా చేస్తూ విద్యార్థుల్లో మార్పు తీసుకొచ్చారు. అలాగే దామరగిద్ద మండలం ఉడ్మల్‌గిద్ద మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సమయపాలనా పాటించేలా తల్లిదండ్రులతో అధికారులు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించి మెరుగైన బోధన అందించేలా పాఠశాల ఉపాధ్యాయుడు అంబరీష్ తదితరులు చర్యలు తీసుకున్నారు. కోస్గి మండలం బొల్వాన్‌పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కుందేటి నరసింహ సమాజం పాఠశాలను నమ్మేలా వినూత్న కార్యక్రమాలతో విద్యార్థులు, తల్లితండ్రులు ఆకట్టుకునేలా చర్యలు తీసుకుని విద్యాప్రమాణాలు పెంచేలా చర్యలు తీసుకున్నారు.

పాత.. కొత్త పంచాయితీ!

(5వ పేజీ తరువాయి)

నిరుత్సాహంలో ఉన్నారు. ఒకవేళ ఎమ్మెల్యేలను కలిసి తమ సమస్యలను చెప్పుకుందామంటే.. వారు కూడా ఆ మండలాన్ని పట్టాగా చేసుకున్న నాయకుడిని కలవమని కొన్నిచోట్ల చెబుతుండటంతో సీనియర్లు దూరంగా ఉంటున్నారు. ఇదీ కాకుండా వర్గపోరు సమస్య తీవ్రంగానే ఉంది. రోజూ పని ఉన్నా లేకపోయినా.. ఎమ్మెల్యే వద్ద ఉదయం నిద్రలేసే వరకే హాజరు వేసుకుని.. ఎమ్మెల్యే పడుకున్న తర్వాత ఇళ్లకు వెళ్తున్న నాయకులు ఉన్నారనే విమర్శలు ఉన్నాయి. ఎమ్మెల్యే ఎవరిని కలిసినా.. ఎవరు ఎమ్మెల్యేను కలిసినా వ్యక్తిగతంగా క్షేత్రస్థాయిలో పరిస్థితిని వివరించడానికి అవకాశం ఇవ్వడం లేదు. ఎన్నికల వేళ తమ వెంట ఉన్న వారిని దూరం చేసుకోలేక.. వారు చెప్పిన మాటలు వింటున్న ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకోవడం లేదు. ఉదయం లేచిన తర్వాత చుట్టూ ఉండే నాయకుల మాటలు వింటుండటంతో పరిస్థితి పాలపొంగుగా మారుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. నారాయణపేట, మక్తల్, వనపర్తి, అలంపూర్‌లో ఈ ప్రభావం మరీ ఎక్కువగా ఉందని సమాచారం. అయితే తెలిసినా ఏం చేయలేకపోతున్నారా? తెలియకపోవడం వల్ల గడ్డు పరిస్థితులు రాబోతున్నాయా? స్థానిక సంస్థల ఎన్నికలు గీటు రాయిగా తెలిసే అవకాశం ఉంది.

కొన్నిచోట్ల ఓడించేందుకు...

నాయకుడు తన చుట్టూ ఉన్న కార్యకర్తలను సమన్వయం చేసుకుని.. సమపాళ్లలో అవకాశం ఇవ్వాలి. అలా చేయలేకపోతే విభేదాలు పెరిగి.. తర్వాత పార్టీలు మారడానికో.. వ్యతిరేకంగా పని చేయడానికో కారణమవుతాయి. అయితే తమ చుట్టూ ఉన్న కోటరీలో నిజంగా ఓట్లు తెచ్చే నాయకులు ఎంతమంది.. క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితిని తెలియజేసే వారు ఎంత మంది? ఎవరి పనుల వల్ల పార్టీకి, ప్రభుత్వానికి కానీ, తనకు కానీ చెడ్డపేరు వస్తుంది? తదితర అంశాలపై సమీక్ష చేసుకుంటే పరిస్థితి అర్థమవుతుంది. అయితే మెజారిటీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఆ పని చేయడం లేదు. కోటరీ చెబుతున్నదే నిజమని నమ్ముతున్నారు. అయితే కొన్ని మండలాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా ఎంటో చూపాలని తాపత్రయపడుతున్నారు. అనుకున్న విధంగా కోటరీ మండల నాయకులు చెప్పిన మాట విని టిక్కెట్లు కేటాయించినా.. సీనియర్లకు గౌరవం ఇవ్వకపోయినా.. ఆ స్థానాల్లో వారిని ఓడగొడతామనే ప్రకటనలు చేస్తున్నారు. ఈ ప్రభావం మెజారిటీ నియోజకవర్గాల్లో తెలియనుంది. ప్రభుత్వంపై ఉన్న సానుకూలత కలిసొస్తుందని ఎమ్మెల్యేలు భావిస్తున్నప్పటికీ.. పాత, కొత్త నాయకుల సమన్వయం లేకపోతే ఇబ్బందులు ఎదురవుతాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

నిరంతరం ప్రజల కోసం పనిచేయాలి

» కనకాచారి వర్ధంతి సభలో హరగోపాల్, సీఎస్ఆర్ ప్రసాద్



సభలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జీ.హరగోపాల్

పాలమూరు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): వయసు పైబడిందని అస్త్రసన్యాసం చేయడమంటే ఆరోజే మనిషి మరణించినట్లని విరసం నాయకుడు సీ.ఎస్.ఆర్ ప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ భవనంలో కె.వామన్‌కుమార్, నరసన్న అధ్యక్షతన కనకాచారి 20వ వర్ధంతి సభను కేకే మెమోరియల్ ట్రస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీఎస్ఆర్ ప్రసాద్, ప్రొఫెసర్ జీ.హరగోపాల్ పాల్గొని మాట్లాడారు. పోరాటాలు, ఉద్యమాల ద్వారా నిరంతరం ప్రజల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. మనిషి ప్రాణాలు కాపాడాల్సిన రాజ్యం.. హరించే పని పెట్టుకుందని విమర్శించారు. కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ యం.రాఘవాచారి, భీమయ్య, ఖలీల్, శ్రీదేవి, హనీఫ్‌అహ్మద్, కేసీ వెంకటేశ్వర్లు, మన్యం, బుచ్చారెడ్డి, హైమావతి, జక్కాగోపాల్ పాల్గొన్నారు.

ధర్మపూర్‌లో తాగునీటి కష్టాలు

» చెరువులో మునిగిన బోర్లు



పొలాల వద్ద బోర్ల నుంచి బిందెలతో నీటిని తెచ్చుకుంటున్న గ్రామస్థులు

మహమ్మదాబాద్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే.. మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలోని ధర్మపూర్ గ్రామంలో తాగేందుకు నీరు దొరకని పరిస్థితి నెలకొంది. బిందెడు నీటి కోసం పొలాల బాట పట్టారు. ధర్మపూర్ గ్రామం ఎత్తు ప్రదేశంలో ఉండటంతో మిషన్ భగీరథ పైపులైన్ ఇప్పటికి వరకు రాలేదు. దీంతో గ్రామ సమీపంలో ఉన్న చెరువులో తాగునీటి కోసం రెండు బోర్లు వేయించారు. అక్కడి నుంచే గ్రామంలోని ట్యాంకుకు నీరు పంపించి సరఫరా చేసేవారు. వర్షాలకు చెరువు నుంచి అలుగు పారడంతో ఉన్న రెండు బోర్లు మునిగిపోయాయి. తాగునీటి కోసం పొలాల వద్ద ఉన్న బోర్లను ఆశ్రయిస్తున్నారు. అందులో కూడా వండు నీరు వస్తున్నాయని, తాగేందుకు పనికిరావని గ్రామస్థులు చెబుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తమకు తాగునీటి సౌకర్యం కల్పించాలని వేడుకుంటున్నారు.

క్రైం కార్నర్

ప్రమాదవశాత్తూ.. కొత్త కాల్వలో పడి వ్యక్తి మృతి


వెంకటయ్య(ఫైల్)

మూసాపేట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తూ కొత్త కాల్వ నీటిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలంలోని సంకలమద్ది గ్రామ శివారులో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... మండలంలోని తుంకినిపూర్ గ్రామానికి చెందిన హరిజన్ వెంకటయ్య(60) అనే వ్యక్తి కూలీ పని చేస్తూ జీవనం గడుపుతున్నాడు. ఇతడు రెండు రోజుల క్రితం ఇంట్లో నుంచి సంకలమద్దిలో బంధువుల ఇంటికి వెళ్లాడు. అక్కడి నుంచి అదే తిరిగి తుంకినిపూర్‌కు వెళుతున్నట్లు తెలిపారు. కాగా సంకలమద్దిలోని బంగ్లాగడ్డ ఎస్సీ కాలనీ సమీపంలో కొత్త కాల్వ నీటిలో ప్రమాదవశాత్తుగా పడి మునిగిపోయి రెండు రోజుల తర్వాత నీటిలో తెలియాడటంతో గమనించిన కుటుంబ సభ్యులు శవాన్ని బయటికి తీసి చూడగా హరిజన్ వెంకటయ్యగా గుర్తించారు. ఈ సంఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పరిశీలించారు. ఎలాంటి ఫిర్యాదు లేకపోవడంతో కేసు నమోదు చేయలేదని ఎస్‌ఐ ఎం.వేణు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆకస్మిక మృతితో కుటుంబంలో తీరని విషాదం అలుముకుంది.

రెండు ఇళ్లలో చోరీ

గోపాల్‌పేట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): తాళం వేసి ఊరికి వెళ్లిన రెండు ఇళ్లలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని ఎస్‌ఐ నరేష్ కుమార్ తెలిపారు. ఎస్‌ఐ వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండల కేంద్రంలోని దళిత కాలనీలో బూరన్ చంద్రకళ భర్త చెన్నయ్యతో నివాసం ఉంటుంది. ఈ నెల 25వ తేదీన చంద్రకళ తన తల్లి ఇంటికి మల్లెపల్లి గ్రామానికి వెళ్లింది. 26వ తేదీ రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని దుండగులు ఇంటి తలుపునకు ఉన్న తాళం విరగ్గొట్టి ఇంట్లో ఉన్న నగదు రెండు తులాల వెండి తీసుకెళ్లారు. 27వ తేదీన ఉదయం ఇంటి పక్కన ఉన్న వారు గమనించి చంద్రకళకు సమాచారం అందించారు. చంద్రకళ తన ఇంటికి చేరుకొని ఇంట్లోకి వెళ్లి చూడగా పెట్టెలో ఉన్న రూ.3000, రెండు తులాల వెండి దొంగలించారని తెలిపింది. చంద్రకళ ఇంటి పక్కన ఉన్న బూరాన్ రేణుక ఇంటి తలుపులు విరగ్గొట్టి బీరువాలో ఉన్న రూ.20వేలు దొంగిలించారు. చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్‌ను పిలిపించి వివరాలు సేకరించామని ఎస్‌ఐ నరేష్ కుమార్ తెలిపారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుపడిన లారీలు


పట్టుపడిన ఇసుక లారీలు

మానవపాడు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ఇసుక అక్రమ రవాణ చేస్తూ అర్ధరాత్రి మూడు ఇసుక లా రీలు పట్టుబడ్డాయి. ఏపీ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా తాడిపత్రి నుంచి హైదరాబాద్‌కు ఇసుకను తరలించే క్రమంలో లారీ డ్రైవర్లు రూట్లు మారుస్తూ రాత్రి సమయంలో ప్రయాణాలు కొనసాగించే వారు. ముఖ్యంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులోని టోల్‌ప్లాజా, చెక్ పోస్టును తప్పించేందుకు పుల్లూరు మీదుగా వాహనాలు వచ్చి పెద్దపోతులపాడు స్టేజి, చంద్రశేఖర్ నగర్ స్టేజి మీదుగా గోకులపాడు రోడ్డునుంచి మానవపాడు మీదుగా ఇసుక వాహనాలను తరలిస్తుంటారు. ఈ క్రమంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో మానవపాడు, చంద్రశేఖర్ నగర్ గ్రామాల మధ్య లో ఇసుక లారీలను యువకులు పట్టుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఎస్‌ఐ చంద్రకాంత్ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న 3 లారీలను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇసుక లోడ్‌తో రోడ్లపై రావడంతో గుంతల మయం అయ్యాయి. బుధవారం రాత్రి మరింత గుంతలు కావడం, మానవపాడు, గోకులపాడు మధ్యలోని బ్రిడ్జి వాహనాలు రావడంతో కూలేందుకు సిద్ధంగా ఉందని గోకులపాడు గ్రామానికి చెందిన వ్యక్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎస్‌ఐ చంద్రకాంత్‌కు తెలుపడంతో ప్రస్తుతం రోడ్డు గుంతలను చదును చేయించి మట్టి వేయిస్తామని అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించే లారీ డ్రైవర్లు, ఓనర్లపై కేసు నమోదు చేస్తామని ఎస్‌ఐ చంద్రకాంత్ తెలిపారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య


గణేష్ (ఫైల్)

బిజినేపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : తన చెప్పుల దుకాణంలోనే ఉరేసుకొని మేకల గణేష్(34) అనే వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం ఎస్‌ఐ కే శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని గుడ్లనర్వ గ్రామానికి చెందిన మృతుడు కొంతకాలంగా బిజినేపల్లిలో గణేష్ చెప్పుల షాపు పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు. రోజులాగే చెప్పుల షాపునకు వచ్చిన గణేష్ గోదాం షెటర్‌కు ఉన్న రాడ్‌కు శాలువాతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలిసిన భార్య అనిత షాపు వద్దకు వచ్చి చూసి వెంటనే కిందికి దించి చూడగా అప్పటికే మృతి చెందాడు. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్య ఒడిగట్టి ఉంటాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో భార్య పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

శ్రీపురంలో యువతి..

నాగర్‌కర్నూల్ క్రైం: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో అనురాధ(18) ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు గురువారం తెలిపారు. వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ మండలంలోని శ్రీపురం గ్రామానికి చెందిన పార్వతమ్మ ఆమె కూతురు అనురాధ జిల్లా కేంద్రంలోని నల్లవెల్లి రోడ్డులో అద్దెకు ఉండి రొట్టెలు కొట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం ఇంట్లో తల్లి లేని సమయంలో ఫ్యాన్ కొండికి ఉరి పెట్టుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన తెలిసిన తల్లి రోదిస్తూ పలువురిని కంట తడి పెట్టించింది. ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఆత్మహత్యాయత్నం

గండీడ్ (మహమ్మదాబాద్): భార్యాభర్తలు గొడవ పడగా, భార్య ఒంటిపై టర్పంటాయిల్ పోసుకొని నిప్పటించుకున్న సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలోని వెన్నచెడ్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. వెన్నచెడ్ గ్రామానికి చెందిన బాబు భార్య రేణుక ఇద్దరు గొడవపడ్డారు. దీంతో ఆవేశంతో భార్య టర్పంటాయిల్ పోసుకుని నిప్పటించుకోవడంతో శరీరం, చేతులు ముందరి భాగం సగభాగం కాలినట్లు తెలిపారు. గమనించిన చుట్టుపక్కల వారు మంటలార్పి రేణుకను 108లో మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మరదలు ఇంటికి వచ్చిన బావ మాయం

నవాబ్‌పేట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మరదలును చూసి వద్దామని ఇంటి నుంచి బయలు దేరిన ఓ వ్యక్తి బుధవారం తెల్లవారు జామునుంచి కానరావడం లేదంటూ అతని భార్య పట్ల అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు ఓ తండ్రి. ఎస్‌ఐ విక్రం కథనం ప్రకారం... వికారాబాద్ జిల్లా నాగిరెడ్డిపల్లికి చెందిన తాజుద్దీన్ తన భార్య గౌషాబీతో కలిసి ఈనెల 26న ఇంటినుంచి మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం దేపల్లిలో ఉన్న మరదలు వహిత ఇంటికి బయలు దేరాడు. అదేరోజు ఉదయం 10 గంటలకు గ్రామానికి చెందిన కుమ్మరి బుచ్చయ్య తాజుద్దీన్‌కు ఫోన్ చేసి ఎక్కడున్నారని ఆరా తీయగా, దేపల్లిలో ఉన్నామని భార్య గౌషాబి తెలిపింది. 27న తెల్లవారు జామున 2.47 నిమిషాలకు భార్య మాదిగ శ్రీరాములుకు ఫోన్ చేసి నా భర్త గొడవ పడి ఎక్కడికో వెళ్లి పోయాడని సమాచారం ఇచ్చింది. ఉదయం 7 గంటల ప్రాంతంలో తాజుద్దీన్ తండ్రి ఖాజామొయినుద్దీన్‌కు ఫోన్ చేసి మీ కుమారుడు కనిపించడం లేదంటూ తెలిపింది. ఆందోళనతో దేపల్లి గ్రామంలో బంధువులు, ఇళ్లవద్ద వెతికినా కానరాలేదని చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తండ్రి తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మానవత్వం చాటుకున్న 108 సిబ్బంది

తెలకపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): 108 సిబ్బంది తమ మానవత్వాన్ని చాటుకున్నారు. గురువారం అంజనేయులు(40) జడ్చర్ల దగ్గర చిలువేరు గ్రామానికి చెందిన వ్యక్తి నాగర్ కర్నూల్ నుంచి తెలకపల్లి వెళ్తుండగా దాసుపల్లి చెరువు సమీపంలో బైకు అదుపుతప్పి కిందపడ్డాడు. తలకు తీవ్ర గాయాలయ్యాయి. దాంతో అతన్ని 108 సిబ్బంది అక్కడికి చేరుకొని ప్రథమ చికిత్స చేసి నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అతని దగ్గర ఒక స్మార్ట్ ఫోన్, 5000 రూపాయలు ఉన్నాయి. ఫోను, అమౌంటు అక్కడ డ్యూటీలో ఉన్న డాక్టర్‌కు అవుట్ పోస్టింగ్ సిబ్బంది అందజేశారు. అందజేసిన వారిలో ఈఎంటీ గణేష్, పైలెట్ రాముడు ఉన్నారు.

క్రీడా కెరటాలు..

» ప్రధాన స్టేడియంలో అందుబాటులోకి..

» శిక్షణ పొందుతున్న వివిధ జిల్లాల క్రీడాకారులు

» నేడు జాతీయ క్రీడా దినోత్సవం

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం చదువులకు ఉన్న ప్రాధాన్యత క్రీడలకు దక్కడం లేదు. దీంతో ఎంతో సామర్థ్యం ఉన్నా విద్యార్థులు, యువత క్రీడలకు దూరమవుతున్నారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని, ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రాష్ట్రంలో క్రీడా పాఠశాలను, అకాడమీ నెలకొల్పింది. సత్తా ఉన్న విద్యార్థులకు విద్యాబోధన చేస్తూనే క్రీడల్లో వారిని మెరికల్లా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో వీటిని ఏర్పాటు చేసింది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రధాన స్టేడియంలో ఔత్సాహిక వాలీబాల్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి 2004లో రాష్ట్ర

క్రీడాసాధికార సంస్థ జిల్లాకు అకాడమీ మంజూరు చేసింది. 2008 వరకు కొనసాగిన అకాడమీ ఎంతో ప్రతిభ గల క్రీడాకారులు వెలుగులోకి వచ్చారు. తరువాత నిర్వహణ భారంతో అకాడమీని మూసివేశారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారుడు ఏపీ జితేందర్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించడంతో గత నెల అకాడమీని ప్రారంభించారు. అకాడమీలో 32 మంది బాలబాలికలు శిక్షణ పొందుతున్నారు. వాలీబాల్ క్రీడల్లో శిక్షణ పొంది, గొప్ప నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ భారత క్రీడా ఉజ్వల భవిష్యత్తుపై ఆశలు రేపుతున్నారు. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వాలీబాల్ క్రీడాకారుల గురించి 'ఆంధ్రజ్యోతి' కథనం.

పీఈటీ ప్రోత్సాహంతో...



వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పాలెం గ్రామానికి చెందిన శ్రీలేఖ 10వ తరగతి చదువుతుంది. వాలీబాల్ క్రీడలో రాణిస్తోంది. కల్వకుర్తి ఎంజేపీలో చదువుతున్న సమయంతో పీఈటీ సింధూజ సహకారంతో వాలీవాల్ క్రీడను ఎంపిక చేసుకొంది. రాష్ట్రస్థాయి వాలీబాల్ అకాడమీ ఎంపికల్లో ప్రతిభ చాటి అకాడమీకి ఎంపికైంది. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటింది. గేమ్‌లో అటాకర్‌గా ఆడుతున్నది. అకాడమీలో శిక్షణ పొందుతోంది. భారత జట్టుకు ఆడాలనే లక్ష్యంతో శిక్షణ పొందుతున్నది.

సమ్మర్ క్యాంప్ నుంచి వెలుగులోకి...



మహబూబ్‌నగర్ జిల్లాలోని గండీడ్ మండలం నంచార్లకు చెందిన సాయికీర్తన జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నది. పీడీ అబ్దుల్లా సహకారంతో క్రీడల్లో రాణించింది. వేసవి శిక్షణ శిబిరంలో కోచ్ పర్వేజ్ వద్ద శిక్షణ పొందింది. రాష్ట్రస్థాయి అకాడమీ ఎంపికల్లో ప్రతిభ చాటి అకాడమీకి ఎంపికైంది. అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని లక్ష్యంతో ఆడుతున్నది.


వాలీబాల్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న వాలీబాల్ అకాడమీ క్రీడాకారులు

ఉదయం, సాయంత్రం ప్రత్యేక శిక్షణ



అకాడమీ క్రీడాకారులకు ఉదయం, సాయంత్రం శిక్షణ ఇస్తున్నాం. సర్వీసింగ్, పాసింగ్, సెట్టింగ్, స్మైక్లింగ్‌చ బ్లాకింగ్ వంటి ప్రాథమిక అంశాల్లో ప్రాక్టిస్, ఎలా అడాలి, వ్యూహాలు ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పిస్తున్నాం.

-పర్వేజ్‌పాష, వాలీబాల్ కోచ్

నిష్ణాతుల పర్యవేక్షణలో శిక్షణ..



రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారుల కృషి వల్ల జిల్లా స్టేడియంలో వాలీబాల్ అకాడమీ ప్రాంభించుకున్నాం. వాలీబాల్ క్రీడాకారులు ప్రతిభ చాటితే అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతారు. నిష్ణాతులైన శిక్షకుల పర్యవేక్షణలో శిక్షణ ఇస్తున్నాం. మరిన్ని వసతుల కల్పనకు కృషి చేస్తాం.

-ఎస్. శ్రీనివాస్, డీవైఎస్‌వో, మహబూబ్‌నగర్


ఆత్మకూరు పీఏసీఎస్ ముందు క్యూలో ఉంచిన చెప్పులు


యూరియా కోసం కల్వకుర్తి పీఏసీఎస్ ముందు బారులు తీరిన రైతులు

యూరియా దొరకట్లే..!

● అన్నదాత ఆందోళన

యూరియా కోసం రైతుల ఇక్కట్లు అంతాఇంతా కాదు. రోజురోజుకు సమస్య మరింత జటిలంగా మారుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మొత్తంగా యూరియా దొరక్క కర్షకలోకం కన్నెర్ర జేస్తోంది. క్యూలో ఉండి వేచివేసారి నిస్సహాయ స్థితిలో వెనుదిరుగుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఆందోళనలు చేపట్టారు. మరికొన్ని ప్రాంతాల్లో వర్షాన్ని సైతం లెక్కచేయక పడిగాపులు కాశారు. అయినా అరకొరగానే దక్కడం గమనార్హం.

- న్యూస్ నెట్‌వర్క్, ఆంధ్రజ్యోతి

● నారాయణపేట సింగిల్ విండో కార్యాలయానికి గురువారం 300 బస్తాల యూరియా వచ్చింది. దాంతో రైతులు పెద్దసంఖ్యలో బారులు తీరారు. పోలీసులు రైతులను వరుస క్రమంలో ఉంచి యూరియా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నారు.

● దేవరకద్ర మండలంతో పాటు నాగారం సహకార సంఘం కార్యాలయం వద్ద బుధవారం ఉదయం వర్షం కురుస్తున్నా యూరియా కోసం 600 మంది రైతులు బారులు తీరారు.

● ఆత్మకూరులో రెండు రోజులుగా యూరియా రాకపోవడంతో గురువారం ఉదయం నుంచే రైతులు సహకార సంఘం కార్యాలయం ముందు చెప్పులు క్యూలైన్‌లో ఉంచి నిరీక్షించారు.

● కల్వకుర్తి పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయానికి గత పది రోజులుగా యూరియా సరఫరా నిలిచిపోయింది. గురువారం రెండు టన్నులు (450బ్యాగులు) రావడంతో రైతులు ఒక్కసారిగా ఎగబడ్డారు.

● హన్వాడ ప్రాథమిక వ్యవసాయ కేంద్రానికి 300 బస్తాల యూరియా వచ్చింది. విషయం తెలిసి ఉదయం 6 గంటలకు వర్షం పడుతున్నా లైన్‌లో నిబాడ్డారు. 500 మందికి పైగానే రైతులు యూరియాకు వచ్చారు. సగం మందికే దొరికింది.

● అచ్చంపేట పట్టణంలోని సింగిల్ విండో కార్యాలయం వద్ద గురువారం యూరియా కోసం రైతులు ఒక్కసారిగా రావడంతో కొంత తొక్కిసలాట చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ విజయ్ భాస్కర్, ఏవో కృష్ణయ్యతో పాటు పోలీసులు అక్కడకు చేరుకొని రైతులకు సర్దిచెప్పారు.

● తాడూరులోని సింగిల్ విండో కార్యాలయం వద్ద అన్నదాతలు గురువారం యూరియా కోసం క్యూకట్టారు. గత రెండు రోజులుగా పంపిణీ నిలిపివేయడంతో ఒక్కసారిగా రావడంతో ఇబ్బందులు పడ్డారు.

● ఖిల్లాఘణపురంలోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద గురువారం తెల్లవారుజాము నుంచి యూరియా కోసం రైతులు ఎదురు చూస్తూ నిలబడ్డారు.

● ఊర్కొండ ఆగ్రో రైతు సేవ కేంద్రం వద్ద గురువారం రైతులు పడిగాపులు కాశారు.

● మిడ్జిల్‌లోని పీఏసీఎస్ కేంద్రం వద్ద యూరియా బస్తాల కోసం గురువారం రైతులు బారులు తీరారు. గంటల తరబడి క్యూకట్టారు.

● మద్దూర్‌లో యూరియా కొరతను తీర్చాలని డిమాండ్ చేస్తూ రైతులు గురువారం పీఏసీఎస్ కార్యాలయం ఎదుట ఆందోళన కుదిగారు.

● బాలానగర్, రాజాపూర్‌లలో యూరియా కోసం రైతులు బారులు తీరారు.

రోడ్డు ప్రమాదంలో మాజీ సైనికుడి మృతి


యాదగిరి(ఫైల్)

నవాబ్‌పేట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో మాజీ సైనికుడు మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం నవాబ్‌పేట మండలంలోని హన్మసానిపల్లి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన యాదగిరి(45) గత కొంత కాలంగా భారత ఆర్మీలో పని చేసి ఉద్యోగ విరమణ పొంది బెంగళూర్‌లో డిఫెన్స్ సెక్యూరిటీ ఫోర్స్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల సెలవుపై ఇంటికి వచ్చాడు. బుధవారం వినాయక చవితి పూజ కార్యక్రమాల్లో పాల్గొని తిరిగి మహబూబ్‌నగర్‌కు బైక్‌పై వెళ్తున్నాడు. మార్గ మధ్యంలో హన్మసానిపల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న కూచూర్‌కు చెందిన కిందిగేరి సత్యం బైక్ ఢీకొనడంతో యాదగిరి అక్కడికక్కడే మృతి చెందాడు. సత్యం తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

ఆగిన బస్సును ఢీకొన్న లారీ

» ఒకరు మృతి, మరొకరికి గాయాలు

ఎర్రవల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని మునుగాల గ్రామ శివారులో 44వ జాతీయ రహదారిపై గురువారం ఆగిన ప్రేవేట్ ట్రావెల్ బస్సును లారీ ఢీ కొట్టింది. దీంతో బస్సులోని వ్యక్తి మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. ఇటిక్యాల ఎస్‌ఐ రవి కథనం ప్రకారం... హైదరాబాద్ నగరంలోని రాజేంద్రనగర్ అత్తాపూర్‌కు చెందిన ధీరజ్(26) సీటీ స్కాన్ మిషన్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. అదే పని నిమిత్తం గత కొద్ది రోజుల క్రితం ఏపీ రాష్ట్రంలో చిత్తూరు వెళ్లి పని ముగించుకుని తిరిగి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో మునుగాల గ్రామ శివారులో బస్సులో ఉన్న ప్రయాణికుడు మూత్ర విసర్జనకు బస్సును నిలిపాడు. రోడ్డు పక్కన ఆగిన బస్సును వెనుక నుంచి లారీ డ్రైవర్ అజాగ్రత్త, అతి వేగంతో వచ్చి ప్రమాదవశాత్తు ఢీకొట్టడంతో బస్సు చివరి సీట్లో ఉన్న ధీరజ్ మృతి చెందాడు. మరో ప్రయాణికుడు గోపికృష్ణ రెడ్డికి గాయాలయ్యాయి. బస్సులో ప్రమాద సమయంలో 30 మంది ప్రయాణికులున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

అదుపు తప్పి లోయలోకి దూసుకువెళ్లిన బస్సు


జాతీయ రహదారి కింది భాగం లోయలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

పెబ్బేరు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ ఆర్టీసీ బస్సు అదుపు తప్పి జాతీయ రహదారి పక్కన ఉన్న లోయలోకి దూసుకెళ్లింది. ఈ సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామం సమీపంలోని కృష్ణానది బ్రిడ్జి దగ్గర బుధవారం తెల్లవారుజామున 5గంటలకు చోటు చేసుకుంది. కర్ణాటకకు చెందిన ప్రైవేట్ ఆర్టీసీ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూర్ వైపు వెళుతున్న క్ర మంలో ప్రమాదం జరిగింది. బస్సులో ప్రయాణిస్తున్న 15మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. తృటిలో పెనుప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్‌ఐ గంగిరెడ్డి యుగేందర్ రెడ్డితో కలిసి సీఐ రాంబాబు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

ఈ సంఘటనతో జాతీయ రహదారిపై ఏర్పడిన ట్రాఫిక్ అంతరాయాన్ని జాతీయ రహదారి సిబ్బంది, పోలీస్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ట్రాఫిక్ అంతరాయాన్ని తొలగించారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని, దీంతో కేసు నమోదు చేయలేదని ఎస్‌ఐ తెలిపారు.

కంటైనర్‌ను ఢీకొన్న బస్సు..


దెబ్బతిన్న బస్సు ముందుభాగం

అలంపూరుచౌరస్తా, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండల పరిధిలో 44వ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున తృటిలో పెను ప్రమాదం తప్పింది. హైదరాబాదు నుంచి బెంగళూరుకు వెళ్తున్న ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు 25మంది ప్రయాణికులతో బయలుదేరింది. పుల్లూరు టోల్‌ప్లాజా సమీపంలో ముందు వెళ్తున్న కంటైనర్ హఠాత్తుగా బ్రేక్ వేయడంతో బస్సు డ్రైవర్ అశోక్ చాకచక్యంగా బస్సును ప్రమాదం నుంచి తప్పించడంతో అందులో ఉన్నవారేవరికి గాయాలు కాలేదని ఎస్‌ఐ శేఖర్ తెలిపారు.

విద్యుదాఘాతంతో జేఎల్ఎం మృతి

» అర్ధరాత్రి పవర్ కట్


» స్తంభంపైకి ఎక్కి మరమ్మతు చేస్తుండగా ఘటన


అరుణ్‌కుమార్(ఫైల్)

మహబూబ్‌నగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : పాలమూరు పట్టణంలో వినాయక చవితి పండుగ పూట విషాదం చోటు చేసుకున్నది. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగడంతో సరి చేసేందుకు స్తంభంపైకి ఎక్కిన జూనియర్ లైన్‌మన్ విద్యుఘాతానికి గురై మృతి చెందాడు. పాలమూరు నగరంలోని కురుహిణిశెట్టికాలనీ, బండ్లగేరి ప్రాంతాలకు బుధవారం అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో కాలనీవాసులు అధికారులకు ఫోన్లు చేశారు. దీంతో వారు అందుబాటులో ఉన్న జూనియర్ లైన్‌మన్లు అరుణ్‌కుమార్, పవన్‌లను అక్కడికి పంపించారు. వారిద్దరూ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు చేరుకొని ఏబీస్విచ్ ఆఫ్ చేశారు. ఆ తర్వాత అరుణ్‌కుమార్ స్తంభంపైకి ఎక్కాడు. కానీ మూడు ఫేస్‌లలో ఒక ఫేస్‌కు విద్యుత్ సరఫరా ఉండ టంతో, ఆ తీగను పట్టుకోవడంతోనే షాక్‌కొట్టి స్తంభంపై నుంచి కింద పడిపోయాడు. అక్కడే ఉన్న పవన్, స్థానికులతో కలిసి అతడిని జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కానీ అతడు అప్పటికే చనిపోయిన ట్లు వైద్యులు నిర్ధారించారు. అసలే అర్ధరాత్రి, పైగా వర్షం కురుస్తోంది. ఆ సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ స్తంభం ఎక్కాలంటే కచ్చితంగా ఎల్‌సీ తీసుకోవాలి. చేతులకు గ్లౌజ్‌లు ధరించాలి. ఏబీ స్విచ్ బంద్ చేయగానే, సరఫరా మొత్తం ఆగిపోతుందని భావించిన అరుణ్ స్తంభం పైకి ఎక్కి ప్రాణాలను కోల్పోయాడు. దేవరకద్ర మండలం చిన్నరాజమూరుకు చెందిన అరుణ్‌కుమార్ రెండేళ్ల క్రితమే జేఎల్ఎంగా చేరారు. తండ్రి గోపాల్‌కు ముగ్గురు కొడుకులు, ఓ కూతురు ఉన్నారు. వారిలో అరుణే పెద్దవాడు. ఊళ్లో ఇల్లు కడుతున్నారు.

ఇల్లు కట్టిన తరువాత పెళ్ళి చేసుకుందామని అనుకున్న తరుణంలో అతడు మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గురువారం జనరల్ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి, మృతదేహానికి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అంత్యక్రియలు పూర్తయ్యేంత వరకు డీఈ లక్ష్మణ్, ఏడీ శౌర్యానాయక్, ఏఈ హరినాథాచారి అక్కడే ఉన్నారు.

భూత్పూర్‌లో రైతు..


చెన్నయ్య (ఫైల్)

భూత్పూర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ పొలం వద్దకు వెళుతున్న క్రమంలో తెగిపడి ఉన్న విద్యుత్ వైర్ తగిలి ఓ రైతు విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం మహబూబ్‌నగర్ జిల్లా, భూత్పూర్ మండలంలో చోటుచేసుకున్నది.

స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పోతులమడుగు గ్రామానికి చెందిన రైతు కొత్త తెలుగు చెన్నయ్య (69) ఉదయం తన సొంత వ్యవసాయ బావి దగ్గరకు వెళుతుండగా దారిలో గమనించక తెగిపడి ఉన్న సర్వీస్ వైరును తగిలి విద్యుత్‌షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకొని వచ్చిన కుటుంబ స భ్యులు విగతజీవిగా పడి ఉన్న చెన్నయ్య మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీగా విలపించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. మృతుని భార్య 3 నెలల కిత్రం అనారోగ్యంతో మృతి చెందింది. మృతుడి కుమారుడు కొత్తతెలుగు వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చంద్రశేఖర్ తెలిపారు.

ఉపముఖ్యమంత్రిని కలిసిన వంశీకృష్ణ


ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ


అచ్చంపేట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : అచ్చంపేట నియోజకవర్గంలో విద్యుత్ సమస్య పరిష్కారానికి 220/33 కేవీ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని హైదరాబాద్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టు పనులకు, అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతులతో పాటు నిధులు మంజూరు చేయాలని కోరారు. మండల పరిధిలోని మన్నెవారిపల్లి దగ్గర హైలెవల్ బ్రిడ్జికి నిధులు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన ఉపముఖ్యమంత్రి నియోజకవర్గానికి సబ్‌స్టేషన్ ఏర్పాటుకు త్వరలోనే పరిపాలన అనుమతులు ఇచ్చి శంకుస్థాపన చేద్దామని హామీ ఇవ్వడం పట్ల ఆయనకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రోడ్డు భవనాల శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిశారు. మన్ననూర్ గ్రామంలో నూతన గెస్ట్‌హౌస్‌కు రూ.9కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో పలు రోడ్ల నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.

ఆన్‌లైన్ పొరపాట్లు సరి చేసుకోండి

బిజినేపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం వట్టెంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష కోసం చేసిన ఆన్‌లైన్ దరఖాస్తుల్లో దొర్లిన పొరపాట్లను సరిచేసుకునే అవకాశం కల్పించినట్లు గురువారం విద్యాలయం ప్రిన్సిపాల్ పి.భాస్కర్‌కుమార్ తెలిపారు. వివరాల నమోదులో దొర్లిన తప్పులను ఈనెల 30 వరకు సరిచేసుకోవచ్చని సూచించారు.

'విద్యే ప్రగతికి మూలాధారం'

కల్వకుర్తి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : విద్యే ప్రగతికి మూలాధారమని విద్యాభివృద్ధికి సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేశ్ తెలిపారు. కల్వకుర్తి మండలం మార్చాల జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న శ్యామలాదేవి పదవీ విరమణ కార్యక్రమానికి గురువారం ఆయన హాజరయ్యారు. ఆమెను వెంకటేశ్‌తో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్థులు సత్కరించారు.


సదా మీ సేవలో..
అచిరకాలంలోనే ఆశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!
ఈ క్రింది ఫోన్ నంబర్లను సంప్రదించండి
గద్వాల జిల్లా : 9985404383
మహబూబ్‌నగర్ జిల్లా: 8096677362
నాగర్‌కర్నూల్ జిల్లా : 8374394441
నారాయణపేట జిల్లా : 9985456557
వనపర్తి జిల్లా : 9010937550
పత్రిక పంపిణీలో ఏవైన అసౌకర్యాలు కలిగితే నిస్సంకోచంగా ఫోన్ చేసి తెలియజేయగలరు.
సర్క్యులేషన్ మేనేజర్: 9985411170

ఇంటర్వ్యూ..

పశు సంపదను కాపాడుకోవాలి

- డాక్టర్ దుబ్బ రాజేశ్, పశువైద్యాధికారి



ఊర్కొండ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : వర్షాకాలంలో పశు సంపదను కాపాడుకోవాల్సిన అవసరం రైతులకు ఉందని మండల పశువైద్యాధికారి డాక్టర్ దుబ్బ రాజేశ్ అన్నారు. వర్షాకాలంలో పశువులు వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు.

వర్షాకాలంలో పశువులకు ఎలాంటి వ్యాధులు సంక్రమిస్తాయి?

వర్షాకాలంలో పశువులకు గాలికుంటు వ్యాధులు వస్తున్నాయి. దాంతో జ్వరం వచ్చి నీరసం అవుతాయి. వాటి నివారణకు గ్రామాల్లో టీకాలు వేస్తున్నా. ప్రతీ రైతు తమ పశువులకు టీకాలు వేయించాలి.

పశు వైద్య సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని ఆరోపణలు ఉన్నాయి?

పశువైద్య శాఖలో సిబ్బంది కొరత ఉంది. దాంతో సిబ్బంది ఒక రైతు వద్దకు వెళ్లినప్పుడు పశువైద్యశాల మూసివేయాల్సిన పరిస్థితి నెలకొంది. అలాంటప్పుడు సమయపాలన పాటించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటూ సిబ్బందికి ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తున్నాం

రైతులకు ఏమైనా సూచనలు చేస్తారా?

పశవులకు వ్యాధి నిరోధక శక్తిని పెంచే టీకాలను వేయిస్తే సమస్యలను అధిగమించవచ్చు. పశువైద్యాధికారుల సూచనలు, సలహాలు పాటించి పశవులు రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

న్యూస్ బాక్స్

నేడు ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

- హాజరుకానున్న అచ్చంపేట ఎమ్మెల్యే విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

వంగూరు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రహరీ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని ఎంఈవో మురళీ మోహనాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు కేవీఎన్‌రెడ్డిలు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

ఓటరు జాబితా ముసాయిదా విడుదల

వెల్దండ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఓటరు జాబితా ముసాయిదాను విడుదల చేశారు. మండలంలోని అన్ని గ్రామాల వార్డుల వారీగా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాలను ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి కార్యాలయ సిబ్బందితో కలిసి ముసాయిదాను నోటీసు బోర్డుపై అతికించారు. అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 వరకు తమకు తెలియజేయాలని తెలిపారు. ఎంపీవో లక్ష్మన్‌నాయక్, సూపరింటెండెంట్ రేవంత్‌రెడ్డి, గ్రామకార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

'వెల్దండ సర్పంచ్ స్థానాన్ని ఎస్సీ రిజర్వ్‌కు కేటాయించాలి'

వెల్దండ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : వెల్దండ మేజర్ గ్రామ పంచాయతీ స్థానాన్ని రాబోవు సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీలకు రిజర్వ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు ముదిగొండ రమేష్ ఒక ప్రకటనలో కోరారు. పంచాయతీ ఏర్పాటై సుమారు ఐదు దశాబ్దాలు కావస్తున్నా కేవలం 25 ఏళ్ల క్రితం మాత్రమే ఎస్సీ మహిళకు కేటాయించారని తెలిపారు.

జీవాలకు ఆర్‌పీ టీకాలు

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : వర్షాకాలంలో గొర్రెలు, మేకలకు పారుడు రోగం సోకకుండా ముందస్తుగా ఆర్‌పీ టీకాలను గొర్రెలకు గురువారం పెద్దకొత్తపల్లి పశువైద్యశాలలో మార్కెట్ చైర్మన్ దండు నరసింహ, ఇన్‌చార్జి డాక్టర్ అశోక్‌లు వేశారు. ప్రస్తుతం ఆర్‌పీ టీకాలు పెద్దకొత్తపల్లి, సాతాపూర్ పశువైద్య శాలలో అందుబాటులో ఉన్నాయని డాక్టర్ అశోక్ తెలిపారు. పెద్దకొత్తపల్లి మండలంలో 50వేల వరకు గొర్రెలు, మేకలు ఉండగా ఇప్పటికే సగం జీవాలకు టీకాలు వేసినట్లు ఆయన పేర్కొన్నారు. రైతులు తమ గొర్రెలు, మేకలకు ఆర్‌పీ టీకాలు వేయించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గౌరమ్మ, చంద్రయ్య, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, డైరెక్టర్ దండు చంద్రయ్య, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, గొర్ల సంఘం చైర్మన్ మల్లయ్య ఉన్నారు.

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు మంజూరు

వంగూరు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ, ఎస్టీ, మహిళా చిన్న, సన్న కారు రైతులకు 50 శాతం సబ్సిడీ, పెద్దకారు రైతులకు 40శాతం సబ్సిడీపై మండలానికి వ్యవసాయ పనిముట్లు మంజూరైనట్లు ఏవో ప్రియదర్శిని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాటరీ (చేతిపంపులు)-70న పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్లు-13, కల్టివేటర్, కేజ్‌వీల్స్-4, రోటవేటర్స్ మొత్తం 95 మంజూరైనట్లు ఆమె పేర్కొన్నారు. కావాల్సిన రైతులు ట్రాక్టర్ ఆర్సీ, రెండు ఫాస్‌ఫొటోలు, పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాసుబుక్కు, జిరాక్స్ పత్రాలతో దరఖాస్తుకు జతచేసి సంబంధిత రైతు వేదికలోని ఏఈవో లేదా మండల వ్యవసాయ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.



పూజలు చేస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



నాగర్‌కర్నూల్‌లోని రాంనగర్‌కాలనీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో...



తెలకపల్లిలో వినాయక పూజలో..

కొలువుదీరిన గణనాథులు

- ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్‌లో వినాయకుడికి ఎస్పీ పూజలు

- జిల్లాలో లంబోదరుడిని దర్శించుకున్న ప్రజలు

కందనూలు/ నాగర్‌కర్నూల్‌టౌన్/ అచ్చంపేట/టౌన్/ కల్వకుర్తి/ కొల్లాపూర్/ ఉప్పునుంతల/ తెలకపల్లి/ వెల్దండ/ అమ్రాబాద్/ పెంట్లవెల్లి/ పెద్దకొత్తపలి/ బిజినేపల్లి/ చారకొండ/ తాడూరు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పలు యువజన సంఘాలు, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వ హించారు. వివిధ రూపాల్లో కొలువుదీరిన విగ్రహాలను ప్రతిష్ఠించారు. నవరాత్రుల పాటు పూజలు అందుకోనున్నారు. గురువారం పట్టణంలోని పలు కాలనీలలో వినాయక మండపాలను భక్తులు దర్శించుకున్నారు. గణనాథులకు ఉండ్రాళ్లతో పాటు పండ్లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నిర్వాహకులకు కొంత ఇబ్బంది నెలకొంది. జిల్లా కేంద్రంలోని ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో బుధవారం వినాయక చవితిని ఘనంగా నిర్వహించారు. వినాయకుడిని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ● ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజులు హైదరాబాద్‌లో తమ నివాసాలలో వినాయక ఉత్సవాలు జరుపుకున్నారు. ● కల్వకుర్తి నియోజక వర్గంలోని పలు చోట్ల ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి గణనాథులను దర్శించుకుని పూజలు చేశారు. ● కొల్లాపూర్‌లో శివగంగ యోగా బృందం ఆధ్వర్యంలో భారీ గోల్డెన్ టెంపుల్ సెట్టింగ్‌లతో గణనాథుని మండపం ఏర్పాటు చేశారు. ● ఉప్పునుంతల మండలం పెనిమిళ్ల గ్రామ సమీపంలోని ఊరగుట్టపై ఒక బండరాయిపై స్వయంభువుగా వెలిసిన లక్ష్మీగణపతికి ప్రత్యేక పూజలు చేశారు. ● వెల్దండలోని శ్రీసాయినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మట్టివినాయకుడు చూపరులను ఆకట్టుకుంది. వెల్దండలో శ్రీరామ గణేష్‌యూత్, పాండురంగస్వామి దేవాలయం, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భారీ వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, పూజలు చేశారు. ● పెద్దకొత్తపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం గణనాథులు కొలువుదీరారు. మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ, సర్పంచ్‌లు వి.సత్యం, ఆదెర్ల వెంకటేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో శ్రీనివాస్‌యాదవ్, కొత్తపేట సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపాల్‌రావు పూజలు చేశారు.



కల్వకుర్తి పట్టణంలో..



పెంట్లవెల్లి తిలక్‌నగర్ కాలనీలో గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు



కొల్లాపూర్ : ఎన్మన్‌బెట్లలో గణనాథుని వద్ద పూజలు చేస్తున్న మాజీ సర్పంచ్ నాగరాజు



బిజినేపల్లిలోని ఆంజనేయ స్వామి ఆలయంలో కొలువుదీరిన వినాయక విగ్రహం



తాడూరు : ఐతోల్ గ్రామంలో వినాయకుడికి పూజలు చేస్తున్న మహిళలు



చారకొండ : తుర్కలపల్లిలో యువసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద పూజలు

హామీలు అమలు చేయకపోతే

ప్రజలతో కలిసి అడ్డుకుంటాం

- కాంగ్రెస్ నాయకులను హెచ్చరించిన బీజేపీ నాయకులు

-వివిధ ప్రాంతాల్లో నాయకుల నిరసన



కొల్లాపూర్‌లో వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

కొల్లాపూర్/ వంగూరు/ వెల్దండ/ చారకొండ/ తిమ్మాజిపేట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) :ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పలు తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. తహసీల్దార్లు, ఇతర అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వబోమని పలువురు బీజేపీ నాయకులు హెచ్చరించారు. కల్యాణ లక్ష్మీ పథకంలో తులం బంగారం, వృద్ధులకు పింఛన్ల పెంపు, మహిళలకు ప్రతీ నెల రూ.2500 భరోసా ఇస్తామన్న హామీలు మరిచారనిరని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెబు తారని అన్నారు.

కొల్లాపూర్‌లో బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సందు రమేష్, జిల్లా నాయకులు సాయికృష్ణగౌడ్, మండల అధ్యక్షుడు కేతూరి నారాయణ, ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డికి అందజేశారు. ● వంగూరు, చారకొండ మండలాల్లో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బల్మూరి జానకి, పార్టీ వంగూరు మండల అధ్యక్షుడు గున్న ఆనంద్‌రెడ్డి, చారకొండ మండల అధ్యక్షుడు చలమోని కృష్ణ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ● తిమ్మాజిపేటలో బీజేపీ మండల అధ్యక్షుడు యశ్వంత్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు స్థానిక అంబేడ్కర్ విగ్రహం దగ్గర ఆందోళన చేపట్టి, డిప్యూ టీ తహసీల్దార్ జ్యోతికి వినతి పత్రం అందజే శారు. బీజేపీ నాయకులు నాగేందర్‌గౌడ్, బాల్ రెడ్డి, కృపానందం, జట్టి వెంకటేశ్, పాల్గొన్నారు.

రైతుల ఆందోళనకు మద్దతు

వెల్దండ : రైతులు యూరియా కోసం సింగిల్ విండో కార్యాలయం ఎదుట బారులు తీరారు. బీజేపీ మండల అధ్యక్షుడు కుర్మిద్ద యాదగిరి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు రైతులకు కావాల్సిన యూరియాను అందించాలని గురువారం బీజేపీ నాయకులు రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ కార్తీక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

విద్యుత్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించి తీసుకువచ్చిన విద్యుత్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో 25ఏళ్ల క్రితం బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో మరణించిన వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. పర్వతాలు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సవరణ బిల్లుతో స్మార్ట్ మీటర్లు బిగించి కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చేందుకు కేంద్ర ప్రభు త్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ పోరాటంలో విద్యుత్ పోరాటంలో నాటి చంద్రబాబు ప్రభుత్వ తూటాలకు బషీర్‌బాగ్ వద్ద రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి అశువులు బాసారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, సీనియర్ నాయకులు అబ్దుల్లాఖాన్, రామయ్య, అశోక్, అంతటి కాశన్న, వెంకటేష్, నాగరాజు, మధు, కురుమయ్య, లింగం, ఆంజనేయులు, లక్ష్మయ్య, కృష్ణ, రమేష్, కిషోర్, వెంకటమ్మ, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బీ అతిథి గృహానికి నిధుల మంజూరుపై హర్షం

మన్ననూర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : అమ్రాబాద్ మండలం మన్ననూరులో ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఏర్పాటు చేసేందుకు రూ.9 కోట్లు మంజూరు చేస్తున్నట్లు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉత్తర్వులు వెల్లడించడం హర్షణీయమని మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంది హన్మంత్‌రెడ్డి అన్నారు. అమ్రాబాద్ మండలం మన్ననూరులో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మండల అభివృద్ధిలో భాగంగా ఇదివరకే అమ్రాబాద్‌లో రోడ్డు వెడల్పు పనులకు నిధులు మంజూరీ చేయించారని, తాజాగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కి మన్ననూరులో ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఏర్పాటు చేయాలని విన్నవించగా, తక్షణమే స్పందించి రూ.9 కోట్లు నిధులను మంజూరీ చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణకు నాయకులు సంభు వెంకట్‌రమణ, రహీం, జూలూరి సత్యనారాయణ, కృష్ణయ్య, చంద్రయ్య వారు కృతజ్ఞతలు తెలిపారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

బిజినేపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాలెంలోని ఎస్వీ ప్రభుత్వ సైన్స్ అండ్‌ఆర్ట్స్ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరం కామర్స్ సబ్జెక్టు బోధించేందుకు అవసరమైన అతిథి అధ్యాపకుడి నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు గురువారం తెలిపారు. కామర్స్ సబ్జెక్టు బోధించేందుకు అర్హులైన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో శుక్రవారం ఉదయం పది గంటల వరకు హాజరై కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూలో పాల్గొనాలని సూచించారు. అభ్యర్థులు సంబం ధిత సబ్జెక్టు పీజీలో 55 శాతం, పీహెచ్‌డీ, నెట్, సెట్‌తో పాటు బోధన అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

పదరలో దుర్గామాత ఉత్సవాల కమిటీ ఎన్నిక

పదర, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : రాబోయే దసరా పండుగకు నిర్వహించే దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠ, దేవీశరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలో దుర్గామాత కమిటీని గ్రామస్థుల సమక్షంలో గురువారం ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దుర్గమాత కమీటీ అధ్యక్షుడిగా బత్తుల రేణుయాదవ్, ప్రధాన కార్యదర్శిగా అజయ్, ఉపాధ్యక్షులుగా రాకేష్ యాదవ్, ఎద్మ ఆంజనేయులు, కోశాధికారిగా నీలం నరేష్, కిట్టు యాదవ్, సభ్యులు ఉప్పునుంతల రామోజీ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామలింగయ్య యదవ్,గోలి శ్రీను, ప్రవీణ్, రమేష్, శేఖర్, డ్యాగ అనిల్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయాలి

- విద్యాశాఖ సమీక్షలో కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలల పర్యవేక్షణను కొనసాగించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విద్యాశాఖ సమీక్ష సమావేశంలో పాఠశాలల పర్యవేక్షణ విధానం, యూడైస్ నమోదు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ముఖ హాజరు, ఎల్ఎఫ్ఎన్, ఉన్నతి, ఉల్లాస్, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, ఏకరూపదుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల పంపిణీ, ప్రీప్రైమరీ పాఠశాలల ప్రారంభంపై డీఈవో రమేష్‌కుమార్‌తో కలిసి ఎంఈవోలు, క్లస్టర్ హెచ్‌ఎంలతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంఈవోలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యుల పర్యవేక్షణ నామమాత్రంగా ఉండడంపై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల నమోదు ప్రక్రియను రానున్న వారం రోజుల్లో వంద శాతం ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో నోడల్ అధికారి కుర్మయ్య, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, ఏసీ రాజ శేఖర్‌రావు, సెక్టోరల్ అధికారులు నూరుద్దీన్, శోభారాణి, మురళీధర్ రెడ్డి, టెస్ట్ బుక్ మేనేజర్ నరసిరంహులు తదితరులు పాల్గొన్నారు.

అదనపు తరగతి గదులు పూర్తి చేయాలి

- డీఈవో రమేష్ కుమార్



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న డీఈవో రమేష్‌కుమార్

నాగర్‌కర్నూల్ టౌన్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : ఎంపీ నిధులతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి రమేష్‌కుమార్ సంబంధిత అధికారులను కోరారు. గురువారం నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీ పరిధిలోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలను డీఈవో పరిశీలించారు. పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తరగతి గది నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులను కోరారు. అనంతరం పాఠశాలలో ఏడో తరగతిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించి మెరుగైన ఫలితాలకు తగు సూచనలు చేశారు. ఎంఈవో భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

ఒకరి నేత్రదానంతో ఇద్దరి జీవితాలకు వెలుగు

- డీఎంహెచ్‌వో డాక్టర్ రవికుమార్



కంటి పరీక్షలు చేస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ రవికుమార్

కందనూలు, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : ఒకరి నేత్రదానం ఇద్దరి జీవితాలకు వెలుగునిస్తుందని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ రవికుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయంలో నేత్రదాన పక్షోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. బుధవారం కంటి పరీక్షా శిబిరంలో 68 మందిని పరీక్షించి 21 మందిని కంటి శుక్లాల శస్త్ర చికిత్స కోసం గుర్తించారు. ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటదాస్, నేత్రాధికారులు వెంకటస్వామి, కొత్ర బాలాజీ, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ, డీపీఎల్ఎం.కుమార్, జూనియర్ అసిస్టెంట్ చెన్నకేశవ పాల్గొన్నారు.

అలుగుపై నూతన బ్రిడ్జి నిర్మాణంతో హర్షం



నూతన బ్రిడ్జిపై మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు

బిజినేపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాలెం గ్రామంలోని పెంటోని చెరువు అలుగుపై రూ.1.30 కోట్ల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయడంతో రాకపోకలకు తిప్పలు తప్పాయని గుడ్లనర్వ, కార్కొండ, కుమ్మెర, పాలెం గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. బ్రిడ్జి నిర్మాణం కావడానికి తోడ్పడిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటాలకు గురువారం ఆయా గ్రామాల ప్రజలతో కలిసి మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులేందర్‌రెడ్డి క్షీరాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. వర్షాలకు పెంటోని చెరువు అలుగు ప్రవహిస్తోంది. బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యేవారని గుర్తు చేసుకున్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో మాజీ సర్పంచులు గుడిసె తిరుపతయ్య, మాలిక్ నాయక్, సురభి మహేష్ రావు, పదుమ తిరుపతయ్య, అతినారపు బాలలక్ష్మయ్య, కాసిరెడ్డి చంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఎయిడ్స్, హెచ్‌ఐవీ ప్రమాదంపై అవగాహన

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని సాతాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎయిడ్స్, హెచ్‌ఐవీ, టీబీ వంటి ప్రమాదకరమైన వ్యాధుల గురించి గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. వైఆర్‌జీ, కేర్ సంస్థ జోనల్ సూపర్‌వైజర్ కృష్ణ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు హెచ్‌ఐవీ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. హెచ్‌ఐవీ, ఎయిడ్స్ నివారణ చట్టం-2017 గురించి హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌కు సంబంధించిన టోల్‌ఫ్రీ నెంబరు 1097గురించి వివరించారు. పాఠశాల హెచ్‌ఎం నాగేశ్వరి, నాగరాజు పాల్గొన్నారు.

విజయలక్ష్మి సేవలు మరువలేనివి

- ఎమ్మెల్సీ గోరటి వెంకన్న



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

కల్వకుర్తి, ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి) : సీపీఎం ఉమ్మడి జిల్లా నాయకుడు, దివంగత వెంకట్‌రెడ్డి సతీమణి విజయలక్ష్మి సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ భవన్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి.ఆంజనేయులు అధ్యక్షతన విజయలక్ష్మి సంతాప సభ గురువారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి సీపీఎం నా యకులు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వెంకట్‌రెడ్డి ఆయన సతీమణి విజయలక్ష్మిలు సీపీఎం తరఫున పేదల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. గెజిటెడ్ హెడ్మాస్టర్ ఉద్యోగానికి రాజీనామా చేసి కమ్యూనిస్టు పార్టీలో కొనసాగి భూపోరాటాలు నిర్వహించిన మహనీయుడన్నారు. కార్యక్రమంలో సీపీఎం మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి రాములు, సీపీఎం నాయకులు ఏపీ మల్లయ్య, పరుశరాములు, చిలుక బాల్‌రెడ్డి, అబ్దుల్లాఖాన్, బాలస్వామి, భాస్కర్‌రెడ్డి, కిశోర్, జగన్, కృష్ణా రెడ్డి, సిద్ధయ్య, శ్రీను, బక్కయ్య, సీపీఐ నాయ కులు పరశురాములు, ఎస్ఎఫ్ఐ నాయకులు రామార్జున్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు బాలయ్య, కృష్ణయ్య, రామకృష్ణ, కృష్ణారెడ్డి, ఖాదర్‌పాషా ఉన్నారు.

పదవీ విరమణ జీహెచ్‌ఎంకు ఘన సత్కారం



రిటైర్డ్ జీహెచ్‌ఎం లక్ష్మణ్‌రావును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

అమ్రాబాద్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : అమ్రాబాద్ బాలికల ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎం లక్ష్మణ్‌రావు పదవీ విరమణ సమావేశం స్థానిక సీపీఎస్‌లో ప్రధానోపాధ్యాయులు విజయ్ మోహన్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. విజయ్‌మోహన్ మాట్లాడుతూ పదవీ విరమణ పొందుతున్న లక్ష్మణరావు బాలికల ఉన్నత పాఠ శాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. పదవీ విరమణ పొందిన లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లల బలోపేతం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వివి ధ పాఠశాలల హెచ్‌ఎంలు లాల్‌సింగ్, పరుశ య్య, పలువురు ఉపాధ్యాయులు దేవి, ఎల్లయ్య, శివలింగం, బాలకిష్టయ్య, నిరంజన్‌తో పాటు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.